
ఆదివారం 28 జూలై 2024
https://www.telugudesam.org



# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

## విద్యావ్యవస్థలో ప్రక్షాళన

- పథకాలకు జగన్ పేరు తొలగింపు
- మహనీయుల పేర్లతో కొనసాగింపు

2

### తొలి దశ, మలి దశ లేదు...

# పోలవరం పూర్తే లక్ష్యం

### ఢిల్లీలో స్పష్టం చేసిన సీఎం చంద్రబాబు

- కేంద్ర జల్‌శక్తి మంత్రితో భేటీ
- కొత్త డయాఫ్రం వాల్ నిర్మాణానికి, తాజా ప్రతిపాదనలకు ఆమోదం తెలపాలని వినతి
- రెండు సీజన్ల సమయం పడుతుందని అంచనా
- సత్వర నిర్ణయం తీసుకోకుంటే మరో సీజన్ కోల్పోతామని సూచన
- విభజన చట్టంలో ఉన్నవే కేంద్ర బడ్జెట్లో ఇచ్చారని స్పష్టీకరణ
- దీనిపై అనవసర రాద్ధాంతం చేస్తున్నారని అసహనం

2 లో



శ్వేతపత్రంపై వక్రీకరణలు..

## సభాహక్కుల ఉల్లంఘనే

### టీడీపీ సీనియర్ నేత యనమల స్పష్టీకరణ

- తప్పుడు రాతల సాక్షికి, శాసనసభను అవమానించిన జగన్‌కు ప్రివిలేజ్ నోటీసులు ఇస్తాం
- పూర్తి లెక్కలు రావాల్సిఉంది
- రాష్ట్రం అప్పులు రూ.14 లక్షల కోట్లు
- బుకాయింపులు కాదు, వైసీపీ నేతలకు దమ్ముంటే అప్పులపై చర్చకు రావాలి

- వివరాలు 4 పేజీలో..

## రాష్ట్రాల సహకారంతోనే వికసిత భారత్

- సాధన దిశగా ప్రధాని మోదీ సూచనలు
- వికసిత ఆంధ్రను ప్రస్తావించిన చంద్రబాబు
- నీతి ఆయోగ్ సమావేశ వివరాలు వెల్లడించిన సీఈవో

- వివరాలు 3 పేజీలో..

## ప్రజల ఫిర్యాదులు స్వయంగా పరిశీలించిన పవన్

- వెంకటగిరిలో మహిళలకు వేధింపులపై తిరుపతి ఎస్పీకి ఫోన్
- గంటల వ్యవధిలో స్పందించిన పోలీసులు
- కేసులు నమోదు చేసి బైండోవర్
- అన్ని అర్జీలు క్షుణ్ణంగా చదువుతున్న డిప్యూటీ సీఎం

- వివరాలు 8 పేజీలో..

## వినతులతో పోటెత్తిన జనం

- భూ కబ్జాలు, భూ సమస్యలపైనే అధిక భాగం
- విద్య, ఆరోగ్య, ఆర్థిక సాయం కోసం విన్నపాలు
- పెంచన్, ఇల్లు, ఉద్యోగాలు ఇప్పించాలంటూ పలువురు వేడుకోలు
- టీడీపీ జాతీయ కార్యాలయంలో వినతులు స్వీకరించిన ఎమ్మెల్యేలు నక్కా ఆనంద్ బాబు, నజీర్ అహ్మద్

- వివరాలు 7 పేజీలో..

## బడ్జెట్లో ఏపీ అభివృద్ధికి ప్రాధాన్యత

- కేంద్రమంత్రి మురుగన్ వెల్లడి

2 లో

## పొలిటికల్ పెన్‌కౌంటర్



ఐదేళ్లూ దోపిడీలు, దౌర్జన్యాలతోనే పాలన సాగించిన వైసీపీ.. తెదేపా దౌర్జన పాలన సాగిస్తోందని వ్యాఖ్యానించడం వింతల్లో వింత. అక్రమాల తొలగింపును కూల్చివేతగా అభివర్ణించిన వైసీపీ నేత బొత్స... మానవీయకోణం లేదా అంటూ ప్రభుత్వానికి శాపనార్థాలు పెట్టడం ఇంకో వింత.

మానవీయ కోణానికి
దెయ్యాలూ.. భాష్యమిచ్చె.!
నిద్రనుంచి మేలుకొని...
బొత్సన్నా.. హూంకరించె!!

సంప్రదాయ సంస్కృతినీ
మంటగలిపె మీరుగదా!
కూల్చివేత పాలనకు
ఆద్యంతం జగనుకాదా!!

చర్యకు ప్రతిచర్యంటూ
ఒకటుండును బొత్సన్నా..!
అదే కదా చట్టమంటె
తెలుసుకోవె.. సత్తెన్నా !!

పర్మినెంట్ కానె కాదు
పీపుల్మెంటు.. అధికారం!
ఓడినాక తెలిసిందా..
అసలుసిసలు.. యవ్వారం!!

-మహాదేవ

### ముంపు బాధితులను

# ఆదుకుంటాం

- భరోసా ఇచ్చిన మంత్రులు
- ముంపుప్రాంతాల్లో పర్యటన
- పునరావాస శిబిరాల పరిశీలన
- బాధితుల సమస్యలు తెలుసుకున్న మంత్రులు
- మెరుగైన సౌకర్యాలు కల్పించాలని అధికారులకు ఆదేశం
- ప్రతి కుటుంబానికి రూ.3 వేలు ఇస్తామని వెల్లడి

5 లో



ప్రజా ప్రభుత్వం కక్షగట్టి పార్టీ శ్రేణులు 36 మందిని హత్య చేసిందంటూ వైసీపీ నేత జగన్ మోపిన అభియోగాలను తీవ్రమైన అంశంగానే పరిగణించాలి. ప్రజాస్వామ్యం పట్ల రాష్ట్ర ప్రజల విశ్వసనీయతను దెబ్బతీసే జగన్ అభియోగాలపై ప్రభుత్వమే కాదు, పౌర సమాజమూ కదలాలి. ఐదేళ్ల రాక్షస పాలనలో ప్రత్యర్థులను ఉచకోత కోసి వందల ప్రాణాలు తీసిన ఆనాటి ప్రభుత్వాధినేతగానూ జగన్‌ను బాధ్యుడిని చేయక తప్పదు. మానవ హననమే తమ రాజకీయమన్న చందంగా.. పేట్రేగిపోతున్న దుష్ట వైసీపీని నిలువరించకపోతే -ప్రజాస్వామ్యాన్ని పరిహసించడమే అవుతుంది. ఎన్డీయే సర్కారుపై హత్యల అభియోగం మోపిన జగనే -36 మృతదేహాలను తవ్వితీయాలి. హతులు వైసీపీ శ్రేణులేనంటున్న జగనే -పార్టీ నాయకుడిగా పూర్తి వివరాలు ప్రభుత్వానికి అందించడం నైతిక బాధ్యత. ఇవేదీ జరగలేదంటే -నైతిక రాజకీయాలకు జగన్ అనర్హుడే.

# ఆ శవాలెక్కడ జగన్!?

- గట్టిగా నిలదీస్తున్న సభ్య సమాజం
- ఐదేళ్లక్రితం పదోన్నతులపై రాజకీయం
- ఇప్పుడు మానవ ప్రాణాలతో చెలగాటం
- అప్పుడు 35.. ఇప్పుడు 36 నెంబర్లు..?
- జగన్ శవరాజకీయంపై జనం మండిపాటు
- విచిత్ర మానసిక స్థితిపై భయాందోళనలు



- వివరాలు 6 పేజీలో..

చైతన్యరథం

## తొలి దశ, మలి దశ లేదు...

# పోలవరం పూర్తే లక్ష్యం

## ఢిల్లీలో స్పష్టం చేసిన సీఎం చంద్రబాబు

- కేంద్ర జలశక్తి మంత్రితో భేటీ
- కొత్త డయాఫ్రం వాల్ నిర్మాణానికి, తాజా ప్రతిపాదనలకు ఆమోదం తెలపాలని వినతి
- రెండు సీజన్ల సమయం పడుతుందని అంచనా
- సత్వర నిర్ణయం తీసుకోకుంటే మరో సీజన్ కోల్పోతామని సూచన
- విభజన చట్టంలో ఉన్నవే కేంద్ర బడ్జెట్లో ఇచ్చారని స్పష్టీకరణ
- దీనిపై అనవసర రాద్ధాంతం చేస్తున్నారని అసహనం



ఢిల్లీ: పోలవరంలో తొలి దశ లేదు, మలి దశ లేదు... ప్రాజెక్టును పూర్తి చేయడమే లక్ష్యం అని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. పోలవరం ప్రాజెక్టు పనుల ప్రారంభంపై వెంటనే నిర్ణయం తీసుకోవాలని కేంద్రాన్ని కోరామని చెప్పారు. మూడు నెలల్లో ఒక నిర్ణయం తీసుకుని పనులు చేపట్టకపోతే మరో సీజన్ కూడా కోల్పోతామన్నారు. వరద తగ్గాక పనులు ప్రారంభిస్తే, ప్రాజెక్టు ఓ కొలిక్కి రావడానికి మరో రెండేళ్లు పడుతుందన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ అధ్యక్షతన నీతి అయోగ్ సమావేశం శనివారం నాడు ఢిల్లీలో జరిగింది. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొని ఏపీకి రావాల్సిన నిధులు, కేటాయింపులపై చర్చించారు. నీతి ఆయోగ్ భేటీ అనంతరం కేంద్ర జలశక్తి శాఖ మంత్రి చంద్రకాంత్ రఘునాథ్ పాటిల్ (సీఆర్ పాటిల్)ను చంద్రబాబు కలిశారు. వీరి భేటీలో పలు కీలక విషయాలపై చర్చించారు. ఇటీవల కేంద్ర బడ్జెట్ ప్రవేశపెడుతున్న సందర్భంగా పోలవరం ప్రాజెక్టు నిర్మాణ బాధ్యత పూర్తిగా తమదేనని పార్లమెంట్‌లో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ చెప్పిన విషయం తెలిసిందే. పోలవరం ప్రాజెక్టుకు పూర్తిగా సహకరిస్తామని కేంద్రం ప్రకటించినందుకు ఇటీవల ఏపీ క్యాబినెట్ కూడా కృతజ్ఞతలు తెలిపింది. ఈ క్రమంలోనే పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి సంబంధించిన పూర్తి స్థాయి ప్రతిపాదనలకు ఆమోదం తెలపాలని కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్‌ను చంద్రబాబు కోరారు. కొత్త డయాఫ్రమ్ వాల్ నిర్మాణానికి అంగీకరించాలని విజ్ఞప్తి చేశారు.

అనంతరం చంద్రబాబు మీడియాతో మాట్లాడారు. వైకాపా హయాంలో పోలవరం ప్రాజెక్టును నాశనం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. జగన్ చేసిన నష్టాన్ని పూడ్చే బాధ్యత ప్రజలు ఎన్డీయేకు అప్పగించారన్నారు. పోలవరానికి సంబంధించి పాతబకాయిలు ఇవ్వాలని కోరామని తెలిపారు. గత ఐదేళ్లలో వైకాపా ప్రభుత్వం ఇష్టారాజ్యంగా కేంద్రం నిధులను దారి మళ్లించిందని, ఇదే విషయాన్ని కేంద్రంలోని ఆయా శాఖలు చెబుతున్నాయన్నారు. నవంబర్ నాటికి పోలవరం నిధులు విడుదల చేస్తే ఉపయోగకరంగా ఉంటుందన్నారు. పోలవరంపై నిధులు ఖర్చు చేసేందుకు ఇన్వెస్ట్‌మెంట్ బోర్డు ఆమోదం తెలిపిందని, ఈ అంశం కేంద్ర క్యాబినెట్ ముందుకు వెళ్లాల్సి ఉందని చంద్రబాబు తెలిపారు. కొత్తడయాఫ్రం వాల్ ఖరారు చేయాల్సి ఉందని, అందుకు అనుగుణంగా యంత్రాలను తరలించాల్సి ఉంటుందని పేర్కొన్నారు.వరద తగ్గిన వెంటనే పనులు మొదలు పెడితే పనులు కొలిక్కి రావడానికి రెండు సీజన్లు పడుతుందని తెలిపారు. డయాఫ్రం వాల్ పూర్తి చేసిన తర్వాత దానిపైన ఎర్త్ కం రాక్‌ఫిల్ (ఈసీఆర్) డ్యాం వస్తుందన్నారు. కాఫర్ డ్యాంలు కొంత తగ్గించి, సీపేజ్ అంతా ఎత్తిపోస్తూ డయాఫ్రం వాల్ పూర్తి చేయాల్సి ఉంటుందన్నారు. రెండు సీజన్ల కంటే ముందే డయాఫ్రం వాల్ పూర్తి చేయగలిగితే ఈసీఆర్ డ్యాం పనులు వెంటనే చేపట్టొచ్చని సీఎం చంద్రబాబు తెలిపారు.

### విభజన చట్టంలో ఉన్నవే ఇచ్చారు

ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టంలో ఉన్నవే కేంద్ర బడ్జెట్లో ఇచ్చారని చంద్రబాబు తెలిపారు. అమరావతి, పోలవరం, వెనుకబడిన జిల్లాల అభివృద్ధి విభజన చట్టంలో నే ఉన్నాయని చెప్పారు. ప్రత్యేక హోదా బదులు క్యాపిటల్ ఇన్వెస్ట్‌మెంట్‌కి సహాయం చేస్తామని చెప్పారని గుర్తుచేశారు. విభజన సమయంలో ఆంధ్ర, తెలంగాణకు తలసరి ఆదాయం రూ.30వేల తేడా ఉందని తెలిపారు. గడిచిన ఐదేళ్లలో విభజన నాటి కంటే మరింత అధ్వాన్నమైన పరిస్థితికి ఏపీ పడిపోయిందని అన్నారు. తలసరి ఆదాయం మరింత పడిపోయిందన్నారు. పోలవరం, అమరావతి నాశనం అయ్యాయి. పరిశ్రమలు పారిపోయాయి. ప్రజలు ఎన్డీఏపై నమ్మకం పెట్టుకుని ఓటు వేశారు. రాష్ట్ర విభజన వల్ల అన్యాయం జరిగింది కాబట్టి ఏపీ పునర్నిర్మాణం కోసం సహాయం అడుగుతున్నాం. జగన్ ఐదేళ్ల పాలన చూసి ప్రజలు ఎన్డీఏకి చారిత్రాత్మక విజయాన్ని ఇచ్చారు. రాష్ట్ర పునర్నిర్మాణ బాధ్యత మాకు ఇచ్చారు. రాష్ట్రానికి రావాల్సిన పాత బకాయిలే అడుగుతున్నాం. కొత్తగా ఇచ్చింది ఏమీ లేదు. విభజన చట్టం ప్రకారం ఏపీకి రావాల్సినవే వచ్చాయి. రాష్ట్రానికి ప్రత్యేకంగా ఏదో ఇచ్చారన్నట్టు కొందరు రాజకీయం చేస్తున్నారు. విభజన చట్టం రూపకల్పన చేసింది కాంగ్రెస్‌పార్టీయే. రాష్ట్రానికి నష్టం జరగడానికి కాంగ్రెస్‌పార్టీ కారణం. స్వచ్ఛ భారత్, జల్ జీవన్ మిషన్ పథకాల్లో గత ఐదేళ్లలో రాష్ట్రం చాలా రాష్ట్రాల కంటే వెనుకబడింది. ఏ మంత్రిత్వశాఖ దగ్గరకు వెళ్లినా రాష్ట్రం వెనుకబడిన గణాంకాలే చూపిస్తున్నారు. పోలవరం, అమరావతి విషయంలో కేంద్ర ప్రభుత్వం సాయం చేస్తున్నందుకు ధన్యవాదాలు తెలిపాను. పోలవరం ప్రాజెక్టులో కొత్త డయాఫ్రం వాల్ నిర్మించడానికి ప్రతిపాదనలను కేంద్రం ముందు ఉంచాము. కొత్త డయాఫ్రం వాల్ నిర్మించాలంటూ ఏపీ క్యాబినెట్ చేసిన తీర్మానాన్ని కేంద్రమంత్రికి అందజేశానని సీఎం చంద్రబాబు తెలిపారు. సీఎం వెంట కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, టీడీపీ ఎంపీలు ఉన్నారు.

## బడ్జెట్లో ఏపీ అభివృద్ధికి ప్రాధాన్యత

- కేంద్రమంత్రి మురుగన్ వెల్లడి



విజయవాడ: కేంద్ర బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి, ముఖ్యంగా అమరావతికి ఎక్కువ ప్రాధాన్యం కల్పించినట్లు కేంద్ర సమాచారశాఖ సహాయమంత్రి మురుగన్ తెలిపారు. రాష్ట్రంలో వెనకబడిన ప్రాంతాల అభివృద్ధికి 2047లక్ష్యంగా బడ్జెట్ కేటాయించామని అన్నారు. ఆయా ప్రాంతాల్లో 8.2శాతం ఆర్థిక అభివృద్ధిని లక్ష్యంగా నిర్దేశించామన్నారు. కేంద్ర బడ్జెట్ అనంతరం శనివారం విజయవాడ వచ్చిన కేంద్ర మంత్రి.. మేధావులు, వివిధ వర్గాల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ముందుగా మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం వర్ధంతిని పురస్కరించుకుని కలాం చిత్ర పటానికి నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల నిబంధనల్లో సరళతరం చేయటం, ఎంఎస్‌ఎంఈలను బలోపేతం చేసే దిశగా తగిన నిర్ణయాలను బడ్జెట్‌లో తీసుకున్నట్లు మురుగన్ తెలిపారు. ఏపీ అభివృద్ధికి 2024-25 బడ్జెట్‌లో దాదాపు రూ.50,474కోట్లు కేటాయించారని తెలిపారు. పోలవరం జాతీయ ప్రాజెక్టు అని, తమకు చాలా కీలకమని, సత్వరం పూర్తి చేయడానికి కేంద్రం కట్టుబడి ఉందని తెలిపారు. విశాఖ - చెన్నై, హైదరాబాద్ - బెంగుళూరు ఇండస్ట్రియల్ కారిడార్లకు బడ్జెట్‌లో ప్రాధాన్యం ఇచ్చారని అలాగే ప్రతిష్ఠాత్మక పూర్వోదయ స్కీంను తెచ్చామని, దీనివల్ల జార్ఖండ్ నుంచి ఏపీ వరకూ ఉన్న తూర్పు తీర ప్రాంతాన్ని అభివృద్ధికి గ్రోత్ ఇంజన్‌గా మారుస్తామన్నారు. ఏపీలోని రాయలసీమ, ఉత్తరాంధ్రలతో పాటు ప్రకాశం జిల్లాను కూడా వెనకబడిన ప్రాంతంగా గుర్తించి వీటి అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు కేటాయిస్తున్నామని మంత్రి తెలిపారు. వ్యవసాయంలో విభిన్న పంటల పెంపకం కోసం పరిశోధనలు చెయ్యడానికి నిధులు కేటాయించారని అన్నారు. దేశంలో రొయ్యల ఎగుమతుల్లో ఆంధ్రప్రదేశ్‌ది 60 శాతంగా ఉందని అన్నారు. రొయ్యల రైతుల కోసం రొయ్యల బ్రీడింగ్ సెంటర్‌లను అభివృద్ధి చేస్తామని మురుగన్ తెలిపారు.

# విద్యావ్యవస్థలో ప్రక్షాళన

- పథకాలకు జగన్ పేరు తొలగింపు
- మహనీయుల పేర్లతో కొనసాగింపు

| S.No | పాత పేరు | కొత్త పేరు |
|---|---|---|
| 1 | జగనన్న అమ్మ ఒడి | తల్లికి వందనం |
| 2 | జగనన్న విద్యా కానుక | సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర |
| 3 | జగనన్న గోరుముద్ద | డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజనం |
| 4 | మన బడి నాడు - నేడు | మన బడి - మన భవిష్యత్తు |
| 5 | స్వేచ్ఛ | బాలికా రక్ష |
| 6 | జగనన్న ఆణిముత్యాలు | అబ్దుల్ కలాం ప్రతిభా పురస్కారం |

అమరావతి(చైతన్యరథం): ఐదేళ్లపాటు గత ప్రభుత్వం భ్రష్టుపట్టించిన విద్యావ్యవస్థను సమూలంగా ప్రక్షాళన చేయాలని చంద్రబాబునాయుడు నేతృత్వంలోని ప్రజాప్రభుత్వం నిర్ణయించిందని రాష్ట్ర విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ తెలిపారు. రాష్ట్రంలో విద్యాలయాలను రాజకీయాలకు అతీతంగా సరస్వతీ నిలయాలుగా తీర్చిదిద్దాలన్నది తమ సంకల్పం అన్నారు. ఇందులో భాగంగా తొలుత గత ప్రభుత్వం నాటి ముఖ్యమంత్రి పేరుతో ఏర్పాటుచేసిన పథకాల పేర్లకు స్వస్తి చెబుతున్నాం. విద్యారంగంలో విశేష సేవలందించిన భరతమాత ముద్దుబిడ్డల పేర్లను ఆయా పథకాలకు నామకరణం చేసి సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్లాలని నిర్ణయించాం. శనివారం దివంగత మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలామ్ వర్ధంతి సందర్భంగా ఆ మహనీయుని స్ఫూర్తితో నూతన పథకాల పేర్లను ప్రకటిస్తున్నట్లు ఒక ప్రకటనలో లోకేష్ తెలిపారు.

## హత్యాయత్నం కేసులో చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి అరెస్ట్

తిరుపతి: వైసీపీ మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కరరెడ్డి కుమారుడు, ఇటీవలి ఎన్నికల్లో చంద్రగిరిలో వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీచేసి ఓడిపోయిన చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని హత్యాయత్నం కేసులో బెంగళూరులో శనివారం ఏపీ పోలీసులు అరెస్ట్ చేశారు. గత మే నెలలో జరిగిన ఎన్నికల్లో చంద్రగిరి టీడీపీ అభ్యర్థి పులివర్తి నాని పోలింగ్ తరువాత తిరుపతి మహిళా యూనివర్శిటీలోని స్ట్రాంగ్ రూమ్ పరిశీలించేందుకు వెళ్లిన సమయంలో పథకం ప్రకారం మోహిత్ రెడ్డి, అనుచరులు దాడి చేశారు. దీంతో పోలీసులు ఆయనపై హత్యాయత్నం కేసు నమోదు చేశారు. ఆయన ముందస్తు బెయిల్ పిటిషన్‌ను ఇటీవల హైకోర్టు కొట్టేసిన నేపథ్యంలో బెంగళూరులో ఉన్న ఆయనను ఏపీ పోలీసులు అరెస్ట్ చేశారు. మోహిత్‌రెడ్డిని అరెస్ట్ చేసినట్లు తిరుపతి పోలీసులు ప్రకటించారు. బెంగళూరు నుంచి తిరుపతికి తరలించారు.

# రాష్ట్రాల సహకారంతోనే వికసిత భారత్



- సాధన దిశగా ప్రధాని మోదీ సూచనలు
- వికసిత ఆంధ్రను ప్రస్తావించిన చంద్రబాబు
- నీతి ఆయోగ్ సమావేశ వివరాలు వెల్లడించిన సీఈవో

ఢిల్లీ: వచ్చే 25 ఏళ్లలో వికసిత భారత్ సాధన దిశగా కేంద్రం అడుగులు వేస్తోంది. రాష్ట్రాల సహకారంతోనే లక్ష్య సాధన సాధ్యమంటూ ఢిల్లీలో నిర్వహించిన నీతి ఆయోగ్ సమావేశంలో చర్చించారు. నీతి ఆయోగ్ సమావేశంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ రాష్ట్రాలకు పలు కీలక సూచనలు చేసినట్టు సీఈవో బీవీఆర్ సుబ్రహ్మణ్యం తెలిపారు. రాష్ట్రపతి భవన్‌లోని కల్చరల్ సెంటర్లో శనివారం నీతి ఆయోగ్ సమావేశం జరిగింది. తొమ్మిదవ గవర్నింగ్ కౌన్సిల్ సమావేశానికి ప్రధాని మోదీ అధ్యక్షత వహించారు. సమావేశం అనంతరం వివరాలను నీతి ఆయోగ్ సీఈవో బీవీఆర్ సుబ్రహ్మణ్యం మీడియాకు వెల్లడించారు. "వచ్చే 25 ఏళ్లలో వికసిత్ భారత్ సాధించే దిశగా ప్రధాని మోదీ కీలక సూచనలు చేశారు. మమతా బెనర్జీకి మాట్లాడే అవకాశం ఇవ్వలేదనటం వాస్తవం కాదు. ప్రతి సీఎంకు మాట్లాడేందుకు 7 నిమిషాల సమయమిచ్చాం. ప్రధానంగా రెండు అంశాలపై చర్చ జరిగింది. 2047నాటికి వికసిత్ భారత్ సాకారమయ్యే ప్రణాళికపై చర్చించాం. దేశంలో ప్రతి ఇంటికీ తాగునీరు, విద్యుత్‌వంటి సదుపాయాల కల్పనపై చర్చించాం. వికసిత్ భారత్‌పై కేంద్రం రూపొందించిన డాక్యుమెంటును వివరించాం. వికసిత్ భారత్ సాధించడంలో రాష్ట్రాల సహకారం చాలా ముఖ్యం. రాష్ట్రాలు అమలు చేయాల్సిన ప్రణాళికలపై సూచనలు చేశాం. వైద్యరంగంలో తీసుకురావాల్సిన సంస్కరణలపై విస్తృతంగా చర్చించాం. సైబర్ సెక్యూరిటీలో అమలు చేయాల్సిన సాంకేతిక పరిజ్ఞానంపైనా చర్చించాం. అభివృద్ధి విషయంలో రాష్ట్రాల ప్రణాళికలు కూడా నీతి ఆయోగ్ శ్రద్ధగా విన్నది. కొన్ని రాష్ట్రాల సూచనలు, వారి ప్రణాళికలు బాగున్నాయి. తెలంగాణ, తమిళనాడు, కేరళ సహా పది రాష్ట్రాల నుంచి నీతి ఆయోగ్ సమావేశానికి ఎవరూ పాల్గొనలేదు" అని సీఈవో వివరించారు. పలు రాష్ట్రాల సీఎంలు, కేంద్ర పాలిత ప్రాంతాల లెఫ్టినెంట్ గవర్నర్లు, కేంద్ర మంత్రులతోపాటు నీతి ఆయోగ్ వైస్ ఛైర్మన్, సభ్యులు, ప్రత్యేక ఆహ్వానితులుగా సమావేశంలో పాల్గొన్నారు.

## వికసిత్ ఏపీ విజన్ వివరించిన చంద్రబాబు

వికసిత్ భారత్-2047 అజెండాగా శనివారం ఢిల్లీలో జరిగిన నీతి ఆయోగ్ సమావేశంలో ఏపీ అభివృద్ధిపై రూపొందించిన విజన్ డాక్యుమెంట్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రస్తావించారు. వికసిత్ భారత్-2047లో భాగంగా వికసిత్ ఏపీ-2047 విజన్ డాక్యుమెంట్‌ను ఏపీ సర్కార్ రూపకల్పన చేయడం తెలిసిందే. వికసిత్ ఏపీ-2047లోని ప్రధాన అంశాలను నీతి ఆయోగ్ భేటీలో చంద్రబాబు సుదీర్ఘంగా వివరించారు. వికసిత్ భారత్, వికసిత్ ఏపీ లక్ష్య సాధనకు అమరావతి, పోలవరం ప్రాజెక్టులు ఏవిధంగా ఉపకరిస్తాయో తేటతెల్లం చేశారు. ఏపీలో ప్రైమరీ సెక్టార్ పరిధిలోకి వచ్చే వ్యవసాయం, ఆక్వారంగాలకున్న అవకాశాలను నీతి ఆయోగ్ సమావేశంలో వివరించారు. జీడీపీ గ్రోత్ రేట్ పెరుగుదలకు తాము పెట్టుకున్న టార్గెట్.. చేపట్టనున్న ప్రణాళికలను చంద్రబాబు తెలిపారు. సేవలరంగ అభివృద్ధికి ఏపీలో ఉన్న అవకాశాలను ప్రత్యేకంగా ప్రస్తావించారు. డిజిటల్ కరెన్సీ అవశ్యకతను వివరించారు. సమావేశానికి ముందే వికసిత్ భారత్, వికసిత్ ఏపీ విషయాలపై చంద్రబాబుతో నీతి ఆయోగ్ సీఈఓ సుబ్రహ్మణ్యం భేటీ అయ్యారు.





### మాజీ సీజేఐ ఎన్వీ రమణతో

# సీఎం చంద్రబాబు భేటీ

ఢిల్లీ పర్యటనలో ఉన్న ఏపీ సీఎం చంద్రబాబు శనివారం సుప్రీంకోర్టు మాజీ చీఫ్ జస్టిస్ ఎన్వీ రమణను మర్యాదపూర్వకంగా కలిశారు. జస్టిస్ ఎన్వీ రమణతో చంద్రబాబు భేటీ సుమారు గంటకు పైగా కొనసాగింది. కేంద్ర, రాష్ట్ర పరిస్థితులపై వీరిద్దరూ చర్చించుకున్నారు. భేటీ లో భాగంగా మాజీ సీజేఐ ఎన్వీ రమణ కుటుంబ సభ్యులతోనూ సీఎం చంద్రబాబు ముచ్చటించారు.



# మదనపల్లె ఘటనలో కదులుతున్న డొంక

### - పోలీసుల అదుపులో ఎంపీ మిథున్‌రెడ్డి ప్రధాన అనుచరుడు

మదనపల్లె: అన్నమయ్య జిల్లా మదనపల్లె సబ్ కలెక్టరేట్‌లో ఫైళ్ల కాల్చివేత ఘటనలో డొంక కదులుతోంది. గత ప్రభుత్వ హయాంలో అడ్డు అదుపులేకుండా భూ ఆక్రమణలకు పాల్పడిన నేతలు ప్రభుత్వం మారడంతో దోపిడీని కప్పిపుచ్చేందుకు రెవెన్యూ ఫైళ్లను దగ్ధం చేసినట్లు పోలీసులు నిర్ధరణకు వచ్చారు. ఘటన జరిగిన మరుసటి రోజే సంఘటనా స్థలాన్ని పరిశీలించిన డీజీపీ ద్వారకా తిరుమలరావు ప్రణాళిక ప్రకారం రికార్డులను దగ్ధం చేశారని, ప్రమాదవశాత్తు జరిగింది కాదని ప్రకటించడంతో వైఎస్సార్‌సీపీ నేతలు అప్రమత్తమయ్యారు. ఘటన జరిగిన రోజు అనుమానిత సిబ్బందిని విచారించగా వచ్చిన సమాచారం మేరకు వైఎస్సార్‌సీపీ నేతలపై పోలీసులు దృష్టి సారించారు. మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ప్రధాన అనుచరుడు మాధవరెడ్డి పాత్ర ఉన్నట్లు గుర్తించి ఆయన ఇంట్లో సోదాలు చేశారు. దీన్ని పసిగట్టిన మాధవరెడ్డి పరారయ్యాడు. ఆయన కోసం తీవ్రంగా గాలిస్తున్నారు. మరోవైపు మాధవరెడ్డి ఫోన్ కాల్ డేటా ఆధారంగా మదనపల్లెకు చెందిన పలువురు వైఎస్సార్‌సీపీ నేతలను అదుపులోకి తీసుకున్నారు. శుక్రవారం రాత్రి రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి ప్రధాన అనుచరుడు, మదనపల్లె పురపాలక వైస్ ఛైర్మన్ జింకా చలపతిని అదుపులోకి తీసుకున్నారు.



మిథున్‌రెడ్డి మరో అనుచరుడు బాబ్‌జాన్ అలియాస్ సెటిల్‌మెంట్ బాబ్‌జాన్ కదలికలపై పోలీసులు నిఘా పెట్టారు. దీన్ని పసిగట్టిన బాబ్‌జాన్ పరారయ్యాడు. అతని కోసం పోలీసులు గాలిస్తున్నారు. ఎంపీ అనుచరుడు, సీటీఎమ్-2 పరిధిలోని బండమీదపల్లె సర్పంచ్ భర్త అక్కులప్పను విచారణ కోసం డీఎస్పీ కార్యాలయానికి పిలిపించారు. ఆయన ఇంటిలోనూ సోదాలు నిర్వహించి కీలక ఫైళ్లను స్వాధీనం చేసుకొన్నారు. అక్కులప్పతో పాటు ఓ ప్రధానపత్రిక మదనపల్లె ప్రతినిధిని ఫైళ్ల దహనం కేసులో అనుమానితునిగా పోలీసులు భావిస్తున్నారు.

జర్నలిస్టుల ముసుగులో ముగ్గురు వ్యక్తులు మదనపల్లె సబ్ కలెక్టరేట్‌లో మాధవరెడ్డి కార్యాలను చక్కబెట్టినట్లు గుర్తించారు. వారిని అదుపులోకి తీసుకోనున్నారు. గడచిన ఐదేళ్లలో భూముల ఆక్రమణలకు గురైన బాధితులు సబ్ కలెక్టరేట్‌కు తరలివచ్చారు. వారి నుంచి అధికారులు వినతులు స్వీకరించారు. మరోవైపు పెద్దిరెడ్డి నుంచి భూ బాధితులను రక్షించాలని, ఫైళ్ల దహనం కేసులో నిందితులను అరెస్ట్ చేయాలని వామపక్షాలు నిరసనకు దిగాయి.

## టీడీపీ నేత గంధమనేని మృతికి సీఎం చంద్రబాబు సంతాపం

అమరావతి: చిత్తూరు జిల్లా, నగరి నియోజకవర్గం, ఒరూరుపేటకు చెందిన టీడీపీ నేత గంధమనేని రమేష్‌చంద్ర ప్రసాద్ మృతి పట్ల సీఎం నారా చంద్రబాబు నాయుడు సంతాపం వ్యక్తం చేశారు. తెలుగుదేశం పార్టీ ఉమ్మడి చిత్తూరు జిల్లా మొదటి అధ్యక్షుడిగా రమేష్‌చంద్ర ప్రసాద్ చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఎన్వీ షుగర్స్ ఛైర్మన్ గా, సమర్థుడైన నేతగా పార్టీ బలోపేతానికి రమేష్‌చంద్ర ప్రసాద్ కృషి చేశారని అన్నారు. రమేష్ ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించారు. వారి కుటుంబ సభ్యులకు సీఎం ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు.

చైతన్యరథం

## శ్వేతపత్రంపై వక్రీకరణలు

# సభాహక్కుల ఉల్లంఘనే

### టీడీపీ సీనియర్ నేత యనమల స్పష్టీకరణ

- తప్పుడు రాతల సాక్షికి, శాసనసభను అవమానించిన జగన్‌కు ప్రివిలేజ్ నోటీసులు ఇస్తాం
- పూర్తి లెక్కలు రావాల్సిఉంది
- రాష్ట్రం అప్పులు రూ.14 లక్షల కోట్లు
- బుకాయింపులు కాదు, వైసీపీ నేతలకు దమ్ముంటే అప్పులపై చర్చకు రావాలి




అమరావతి (చైతన్యరథం): రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టి, మేము అంత అప్పులు చేయలేదంటూ బుకాయిస్తున్న గత పాలకులు దమ్ముంటే చర్చకు రావాలని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, మాజీమంత్రి యనమల రామకృష్ణుడు డిమాండ్ చేశారు. ఎమ్మెల్సీ అశోక్‌బాబు, మాజీ మంత్రి పీతల సుజాతతో కలిసి యనమల శనివారం మంగళగిరిలోని టీడీపీ జాతీయ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఓడిపోయిన ఫ్రస్టేషన్‌లో జగన్‌కు ఏం చేయాలో తెలియక... ఏమి మాట్లాడాలో అర్థం కాక ఢిల్లీలో విలేకరులు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు చెప్పలేక పరువు పోగొట్టుకున్నాడన్నారు. అక్కడ పరువు పోగొట్టుకుంది చాలక ఇక్కడికి వచ్చి శ్వేతపత్రాలపై అబద్ధపు పత్రాలు అంటూ అవాకులు చవాకులు పేలడంపై మండి పడ్డారు.

శ్వేతపత్రాల్లో వెల్లడిస్తున్న వాస్తవాలను వైసీపీ నేతలు జీర్ణించుకోలేకపోతున్నారని యనమల రామకృష్ణుడు అన్నారు. ప్రజలకు వాస్తవాలు తెలిస్తే భవిష్యత్‌లో మనుగడ ఉండదని శ్వేతపత్రాలను వైసీపీ నేతలు వక్రీకరించి మాట్లాడుతున్నారని విమర్శించారు. అసెంబ్లీకి, శాసనమండలికి వచ్చి మాట్లాడకుండా ఢిల్లీ, హైదరాబాద్‌లలో ప్రెస్ మీట్‌లు పెడుతున్నారు. ఇది చూస్తుంటే వైసీపీ నేతలు భయపడుతున్నారనే విషయం స్పష్టం అవుతోంది. గత ఐదేళ్లలో వైసీపీ పాలకుల తప్పుడు విధానాలతో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ ఛిన్నాభిన్నం అయింది. అభివృద్ధి పూర్తిగా కుంటుపడింది. ఆర్థిక వ్యవస్థ దెబ్బతింది. గత వైసీపీ పాలకులు సహజవనరులను దోచుకోని రాష్ట్ర ఖజానాను ఖాళీచేశారు. ఎంతసేపటికీ అప్పులు తెచ్చుకోవటానికే చూశారు తప్పించి, అభివృద్ధి చేయడానికి ప్రయత్నించలేదు. శాసనసభలో సభ్యుల ప్రసంగాన్ని వక్రీకరించి సాక్షి పత్రిక తప్పుడు రాతలు రాస్తోంది. అలా వక్రీకరించి అబద్ధపు రాతలు రాస్తున్న సాక్షి పత్రికకు, అసెంబ్లీని కించపరుస్తూ మాట్లాడిన జగన్ కు సభాహక్కుల ఉల్లంఘన నోటీసులు ఇస్తామని యనమల స్పష్టం చేశారు.

### చాలా లెక్కలు తేలాలి

గత వైసీపీ పాలనలో దాదాపు రూ.14 లక్షల కోట్ల అప్పు తేలుతోంది. దాన్ని ఎవరూ దాయలేరు. శ్వేత పత్రంలో కొన్ని లెక్కలు మాత్రమే బయటకు వచ్చాయి. ఇంకా కొన్ని నివేదికలు రాలేదు. 2020-2021, 2021-2022 సంవత్సరాలకు సంబంధించి అకౌంట్స్ లెక్కలన్నీ ఫైనల్ కాలేదు. దాంతో పూర్తి లెక్కలు బయటకు రాలేదు. గత ప్రభుత్వం కార్పొరేషన్‌ల ఖాతాలను కాగ్ చేత ఆడిట్ చేయించలేదు. కాగ్‌తో ఆడిట్ చేస్తే వైసీపీ తెచ్చిన అప్పులు అన్నీ బయటకు వస్తాయనే భయం పట్టుకుంది.కార్పొరేషన్‌ల పేరుతో తెచ్చిన అప్పులను ఇంకా శ్వేత పత్రంలో చూపించలేదు. 2020 - 21 లో గత పాలకులు తెచ్చిన వేజ్ అండ్ మీన్స్ కు సంబంధించి రూ.1,04,000వేల కోట్లు కూడా అప్పులకు కలపలేదు. వేజ్ అండ్ మీన్స్ కింద ప్రతి సంవత్సరం లక్ష కోట్ల రూపాయలు తెచ్చారు. స్పెషల్ డ్రాయింగ్ అలవెన్స్‌ను కూడా శ్వేతపత్రంలో చూపించలేదు. అదే విధంగా వడ్డీలేని రుణాలు కూడా ఉన్నాయి. వాటినీ కలపలేదని యనమల తెలిపారు.

### జగన్ పెంచింది అప్పులు మాత్రమే

నాన్ గ్యారెంటీ లోన్లను కూడా శ్వేతపత్రంలో చూపించలేదు. గత ప్రభుత్వం ఈ కార్పొరేషన్‌ల లెక్కలను కాగ్‌కు ఇవ్వకపోవడంతో ఆ అప్పులు ఆడిట్ కాలేదు. నేడు ఈ అప్పుల లెక్క తేలితే.. దాదాపు 14 లక్షల కోట్లు అప్పుల భారం రాష్ట్రంపై ఉంటుంది. రాష్ట్రం అప్పుల ఊబిలోకి వెళ్లడానికి.. జగన్‌రెడ్డి అసమర్థ, అరాచక పాలనే కారణం. ఇతర రాష్ట్రాలు అప్పులు తెచ్చుకుని మూలధన వ్యయానికి ఎక్కువగా ఖర్చు పెట్టి అభివృద్ధిలో నెంబర్ 1నెంబర్ 2స్థానాల్లో ఉంటే... మనం మాత్రం పదో స్థానంలో ఉన్నాం. మూలధన వ్యయంలో ఏపీ 10వ స్థానంలో ఉండటానికి కూడా జగన్ రెడ్డే కారణం. ఆదాయం పెంచామని గొప్పలు చెప్పుకుంటున్న జగన్‌కు... ఆ పెరిగిన డబ్బు ఎక్కడికి పోయిందో చెప్పే దమ్ముందా? జగన్‌రెడ్డి పెంచింది.. రాష్ట్రంలో అప్పులను మాత్రమే. బటన్ నొక్కుతున్నామని... మోసం చేయడం తప్పించి, ప్రజలకు జగన్ చేసిందేమీలేదని యనమల అన్నారు.

### అప్పులు తెచ్చిన సొమ్ము ఎటుపోయింది..

గత పాలకుల చర్యలతో సుస్థిరాభివృద్ధి దారుణంగా పడిపోయింది. గత అరాచక పాలన వల్ల పేదరికం, ఆర్థిక అసమానతలు పెరిగాయి. నిజంగా బటన్ నొక్కి మంచి చేసి ఉంటే పేదరికం, అసమానతలు ఎందుకు తగ్గలేదు. టీడీపీ హయాంలో పేదరికంలో రాష్ట్రాన్ని 2, 3మూడు స్థానాలు తగ్గిస్తే వైసీపీ అసమర్థ పాలన దాన్ని 5కు పెంచింది. ఇంత అప్పు తెచ్చిన జగన్‌రెడ్డి పేదరికాన్ని ఎందుకు పెంచాడు? మేము అప్పులు చేయలేదని చెబుతున్న వైసీపీ నేతలుదమ్ముంటే చర్చకు సిద్ధమా? అసెంబ్లీలోనైనా మరెక్కడైనా. ఎకనామిక్ సర్వే ప్రకారం జీఎస్డీపీ వృద్ధి టీడీపీ హయాంలో 8.98గా ఉంది. వైసీపీ పాలనలో 4.86గా ఉంది. జగన్ హయాంలో వృద్ధి రేటు-4.12 రేటు ఉంది. అప్పులు విపరీతంగా తెచ్చుకుని వాటిని సక్రమంగా ఇన్వెస్ట్ చేసి ఉంటే ఆర్థిక వృద్ధి పెరగాలి. జగన్ పాలనలో ఆర్థిక వృద్ధి చూస్తే మైనస్‌లో ఉంది. దొరికిన చోటల్లా తెచ్చిన పది లక్షల కోట్ల రూపాయల అప్పులు ఎక్కడికి పోయాయో జగన్ రెడ్డే చెప్పాలి. బహిరంగ మార్కెట్ రుణాలు రూ.2 లక్షల 26వేల కోట్లు పెరిగాయి.ఉమ్మడి రాష్ట్రంతో మొదలు పెట్టి గత 60సంవత్సరాల కాలంలో అందరు ముఖ్యమంత్రులు చేసిన అప్పుకంటే జగన్‌రెడ్డి ఒక్కడే ఎక్కువ అప్పు చేశాడు. ఎంత తెచ్చారు, ఎంత ఖర్చుపెట్టారు, ఎంత ఎకనామిక్ గ్రోత్ వచ్చింది, ఎంత డెవలప్‌మెంట్ వచ్చింది అంటే వైసీపీ నేతల నుండి సమాధానం లేదు. దీనిపై వైసీపీ నేతలు చర్చకు సిద్ధమా అని యనమల సవాల్ విసిరారు.

### సంపద సృష్టి టీడీపీకి తెలుసు

ఇష్టం వచ్చినట్లు శాసనసభ గురించి మాట్లాడటం జగన్ రెడ్డికి సరికాదు. జగన్‌రెడ్డి చేసిన అప్పులతో భారీ వినాశనమే జరిగింది. వైసీపీకి డబ్బులు ఎలా తినేయాలో మాత్రమే తెలుసు.. టీడీపీకి డబ్బులు ఎలా సంపాదించాలో తెలుసు.అభివృద్ధికి, సంక్షేమానికి ఎలా ఖర్చు పెట్టాలో టీడీపీకి తెలుసు. జగన్‌రెడ్డి నమ్మకాన్ని కోల్పోవడంతో పెట్టుబడి పెట్టడానికి ఎవరూ ముందుకు రాలేదు.దీంతో ఉపాధి అవకాశాలు లేకుండా యువతను జగన్ నిర్వీర్యం చేశాడు. అందుకే కక్షతో జగన్ రెడ్డికి యువత బుద్ధి చెప్పారు. మళ్లీ హామీలు అమలు చేయలేరని టీడీపీని విమర్శిస్తున్నారు. మాకు అభివృద్ధి ఎలా చేయాలో తెలుసు. టీడీపీ ఎప్పుడూ చిత్తశుద్ధితోనే పనిచేస్తుంది. అభివృద్ధి, యువత ఉపాధికి కట్టుబడి ఉన్నాం. సరైన ఎకో సిస్టమ్ డెవలప్ చేస్తే ఆదాయం పెరుగుతుంది. అదాయం పెంచుకోవాడానికి చాలా మార్గాలు ఉన్నాయి. వైసీపీ నేతలు వాటిని పట్టించుకోకుండా సహజ వనరులు దోచుకోవడంపైనే దృష్టిపెట్టడంతో రాష్ట్రం తీవ్రంగా నష్టపోయిందని యనమల దుయ్యబట్టారు.

### అసెంబ్లీ వదిలేసి ఢిల్లీలో ధర్నాలా?

రాష్ట్ర జీఎస్డీపీలో మూలధన వ్యయం 2021 - 2022లో 1.4శాతంగా ఉంది. దేశంలోని అన్ని రాష్ట్రాలు మనకంటే ఎక్కువ ఖర్చుపెట్టాయి. అందువల్లే రాష్ట్రంలో అభివృద్ధి జరగలేదు. గత ప్రభుత్వంలో ఎటువంటి అవకతవకలు జరగలేదని మాట్లాడుతున్నారు. అవకతవకలు చేయకుంటే ప్రజలు ఎందుకు బుద్ధి చెబుతారు. కొత్త ప్రభుత్వం ఏర్పడి 45 రోజులు కూడా కాకుండానే అన్నీ అమలు చేయాలంటూ వైసీపీ నేతలు డిమాండ్ చేయటం ఏంటి? 11సీట్లు రావడంతో జగన్ పూర్తి ఫ్రస్టేషన్‌తో ఢిల్లీకి వెళ్లాడు. ఢిల్లీలో ఏదోక తోడు సంపాదించుకుంటే ఏపీలో నాటకాలు ఆడొచ్చని ప్రయత్నిస్తున్నాడు. ఇండియా కూటమిలో కొంతమందిని పిలిపించుకుని షో చేయాలని చూశాడు. భవిష్యత్‌లో లీడర్‌గా గుర్తించరేమో అనే భయంతో ఢిల్లీ పరిగెట్టి షో చేశాడు. ఇక్కడ అసెంబ్లీ, కౌన్సిల్ జరుగుతున్నప్పుడు... వీటిని వదిలేసి ఢిల్లీలో ధర్నాకు పోవడం రాజకీయ నాయకులకు ఉండాల్సిన లక్షణం కాదని యనమల హితవు పలికారు.

### అసెంబ్లీ నుండి పారిపోయేందుకే..

ప్రతిపక్షంలో ఉండి తప్పులు చేస్తే వైసీపీకి మనుగడ కూడా కష్టం. ప్రజలు ప్రతిపక్ష హోదా కూడా ఇవ్వకుంటే జగన్ ప్రతిపక్ష హోదా అడగటం సిగ్గుచేటు. ఉమ్మడి రాష్ట్రంలో గతంలో ప్రతిపక్ష నేత హోదా లేకపోయినా పీ జనార్థన్‌రెడ్డి అసెంబ్లీకి వచ్చి పోరాడారు. ఇదంతా అసెంబ్లీ నుండి పారిపోవడానికి వైసీపీ నేతలు ఆడుతున్న నాటకం. ఓడిపోయినా సీటు వదలని నేతలు ఉన్నట్లు.. జగన్ సీఎం సీటును వదలలేక పోతున్నాడు. జగన్ ధర్మం గురించి మాట్లాడటం హాస్యాస్పందంగా ఉంది.

రాష్ట్రాన్ని ఊడ్చేసి ధర్మం గురించి మాట్లాడటం సిగ్గుచేటు. ఓటాన్ అకౌంట్ గురించి జగన్‌కు అసలు అవగాహన లేదు. ఏమి మాట్లాడాలో తెలియక పక్కన ఉండే సలహాదారు కృష్ణను అడుగుతున్నాడు. ఆర్థిక వ్యవస్థను అర్థం చేసుకోకుండా బడ్జెట్ పెడితే సమస్యలు వస్తాయి కాబట్టే ప్రభుత్వం నేడు కొంత సమయం తీసుకుంటోంది. ఏదేమైనా సాక్షితో పాటు అనుబంధ మీడియా సంస్థలు సభాహక్కుల ఉల్లంఘనకు పాల్పడ్డాయి. జగన్‌తో పాటు సాక్షి, అనుబంధ మీడియా సభాహక్కుల కమిటీ నోటీసు ఎదుర్కోక తప్పదు, సభాహక్కుల కమిటీ ఏర్పాటవగానే చట్ట సభల సమాచారాన్ని వక్రీకరించిన వారిపై చర్యలు ఉంటాయని యనమల స్పష్టం చేశారు.

---

## యువతకు ఆదర్శం అబ్దుల్ కలాం

### - టీడీపీ నేతల ఘన నివాళి

అమరావతి(చైతన్యరథం): భారత దేశ రక్షణ రంగాన్ని అగ్రపథంలో నిలిపిన మహోన్నత వ్యక్తి, మిస్సైల్ మ్యాన్‌గా కీర్తిపొందిన మహనీయుడు, రాష్ట్రపతి పదవికి వన్నె తెచ్చిన ఘనుడు, సమస్త ప్రపంచానికి ఆదర్శవంతుడు, నిరాడంబరుడు, క్షిపణి పితామహుడు, భారత రత్న ఏపీజే అబ్దుల్ కలాం వర్ధంతి సందర్భంగా మంగళగిరి టీడీపీ జాతీయ కార్యాలయంలో శనివారం పార్టీ నేతలు ఘన నివాళులు అర్పించారు. అయన చిత్రపటానికి పూల మాలలు వేసి ఆయన సేవలను కొనియాడారు. మిస్సైల్ మ్యాన్ ను నేటి యువత ఆదర్శంగా తీసుకుని కుల మతాలకు అతీతంగా దేశానికి సేవలు చేయాలని కోరారు

ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి, టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడు, ఎమ్మెల్సీ అశోక్ బాబు, ఎమ్మెల్యే నజీర్ అహ్మద్, మాజీ మంత్రి పీతల సుజాత పార్టీ మీడియా కోఆర్డినేటర్ దారపనేని నరేంద్ర బాబు, పార్టీ నేతలు చప్పిడి రాజశేఖర్, పర్చూరి కృష్ణ, హాజీ హసన్ భాషా, దేవినేని శంకర్ నాయుడు, గోళ్ళ ప్రభాకర్, షేక్ రసూల్, కొండలు, తదితరులు పాల్గొన్నారు.



చైతన్యరథం

# ముంపు బాధితులను ఆదుకుంటాం



రాజమహేంద్రవరం: వైసీపీ ప్రభుత్వ హయాంలో పోలవరం నిర్వాసితులను గాలికి వదిలేశారని రాష్ట్ర మంత్రులు విమర్శించారు. గోదావరి వరద కారణంగా ఇబ్బందులు పడుతున్న నిర్వాసితులను పరామర్శించాలన్న సీఎం చంద్రబాబు ఆదేశాలతో మంత్రుల బృందం శనివారం పోలవరం విలీన మండలాల్లో పర్యటించింది. వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు, జలవనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, గృహ నిర్మాణశాఖ మంత్రి పార్థసారథి, హోం మంత్రి వంగలపూడి అనితతో కూడిన మంత్రుల బృందం కుక్కునూరు, వేలేరుపాడు మండలాల్లో పర్యటించింది. కుక్కునూరు మండలం దాచారం పునరావాస కాలనీని సందర్శించిన మంత్రులు... అక్కడ నిర్వాసితులకు అందుతున్న ప్రభుత్వ సహాయాన్ని పరిశీలించారు. సహాయ కార్యక్రమాలపై బాధితులు, అధికారులను ముఖాముఖి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ నిర్వాసితులకు ఈ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని వ్యవసాయ తెలిపారు. వరదలు తగ్గి సాధారణ పరిస్థితులు వచ్చే వరకు ముంపు బాధితులు పునరావాస కాలనీల్లో ఉండొచ్చు అన్నారు. ఇక్కడ ఉన్నన్ని రోజులు అధికారులు అన్ని సౌకర్యాలు కల్పిస్తారన్నారు. గతంలో వరదలు వస్తే ప్రజా ప్రతినిధులు పట్టించుకోలేదు. ప్రతిపక్షంలో ఉన్నా చంద్రబాబు నాయుడు వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించి బాధితుల సమస్యలు తెలుసుకున్నారు. ఎంతోమంది ముఖ్యమంత్రులు వచ్చారు కానీ రాష్ట్రానికి జగన్‌మోహన్‌రెడ్డి చేసినంత నష్టం ఎవరూ చేయలేదు. వైసీపీ ప్రభుత్వం చేసిన పాపాలన్నీ ప్రజలకు తెలియాలనే సీఎం చంద్రబాబు శ్వేతపత్రాలు విడుదల చేసారు. ఇవాళ రాష్ట్రానికి రూ.10లక్షల కోట్ల అప్పు ఉంది. ఖజానాలో చిల్లిగవ్వ లేకుండా చేశారు. ఎటువంటి పరిస్థితుల్లోనూ ప్రజలను ఆదుకోవడంలో నిర్లక్ష్యం ఉండదు. పోలవరంపై కూడా సమీక్షించాం. పునరావాస కాలనీల్లో ఉన్న వారి సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు ప్రయత్నిస్తామని అచ్చెన్నాయుడు భరోసా ఇచ్చారు.

- **భరోసా ఇచ్చిన మంత్రులు**
- **ముంపుప్రాంతాల్లో పర్యటన**
- **పునరావాస శిబిరాల పరిశీలన**
- **బాధితుల సమస్యలు తెలుసుకున్న మంత్రులు**
- **మెరుగైన సౌకర్యాలు కల్పించాలని అధికారులకు ఆదేశం**
- **ప్రతి కుటుంబానికి రూ.3 వేలు ఇస్తామని వెల్లడి**



కాగా పునరావాస కాలనీల్లో ఉన్న సమస్యలను మంత్రుల దృష్టికి బాధితులు తీసుకురావటంతో తక్షణం తగు చర్యలు తీసుకోవాలని మంత్రులు ఆదేశించారు. అనంతరం అక్కడి నుంచి వేలేరుపాడు మండలం కన్నాయిగుట్ట చేరుకున్న మంత్రులు గోదావరి వరద ప్రవాహాన్ని పరిశీలించారు. వరద ఉధృతి పెరుగుతున్న నేపథ్యంలో ముంపు గ్రామాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ఆదేశించారు. ప్రస్తుతం పునరావాస కాలనీల్లో తలదాచుకుంటున్న వరద బాధితులకు ప్రభుత్వం తరపున నిత్యావసరాలు అందిస్తున్నామని, వరద తగ్గిన తర్వాత ఒక్కో కుటుంబానికి రూ.3 వేల చొప్పున ఆర్థిక సాయం అందిస్తామని మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు, మాజీ మంత్రి జవహర్, జిల్లా కలెక్టర్ వెట్రీ సెల్వి, ఇతర అధికారులు మంత్రుల వెంట ముంపు ప్రాంతాల్లో పర్యటించారు.

## పెరుగుతున్న గోదావరి

గోదావరిలో వరద మళ్లీ క్రమంగా పెరుగుతోంది. శుక్రవారం హెచ్చుతగ్గులతో కొనసాగిన ప్రవాహం... శనివారం ఉదయం నుంచి పెరుగుతోంది. ఎగువ ప్రాంతాల నుంచి భారీ స్థాయిలో వరదనీరు రాజమహేంద్రవరం వైపుగా ప్రవహిస్తోంది. ప్రస్తుతం ధవళేశ్వరం కాటన్ బ్యారేజీ వద్ద 13.75 అడుగుల నీటి మట్టం కొనసాగుతుండటంతో అధికారులు రెండో ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. సముద్రంలోకి 13లక్షల క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. కాలువలు, కల్వర్టులకు ప్రజలు దూరంగా ఉండాలని అధికారులు సూచించారు. కోనసీమలోని గౌతమి, వశిష్ఠ, వైనతేయ నదీ పాయలు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. కోనసీమలోని లంక గ్రామాలను వరదనీరు చుట్టుముట్టేస్తుండటంతో ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ధవళేశ్వరం బ్యారేజీ నుంచి సముద్రంలోకి వరదనీరు వదులుతుండడంతో కాకినాడ జిలాను ఆనుకుని ఉన్న కేంద్రపాలిత ప్రాంతం యానాంలో ప్రవహించే గౌతమీ గోదావరి బాలయోగి వారధి వద్ద ఉధృతంగా ప్రవహిస్తోంది.

## భద్రాచలం వద్ద మూడో ప్రమాద హెచ్చరిక

భద్రాచలం వద్ద గోదావరి నీటి మట్టం 53 అడుగులకు చేరుకోవడంతో అధికారులు మూడో ప్రమాద హెచ్చరికను జారీ చేశారు. గోదావరి నీటిమట్టం శనివారం మధ్యాహ్నం 12 గంటలకు 52 అడుగులుండగా, సాయంత్రానికి 53 అడుగులు తాకింది.











# ఆ శవాలెక్కడ జగన్!?

- గట్టిగా నిలదీస్తున్న సభ్య సమాజం
- ఐదేళ్లక్రితం పదోన్నతులపై రాజకీయం
- ఇప్పుడు మానవ ప్రాణాలతో చెలగాటం
- అప్పుడు 35.. ఇప్పుడు 36 నెంబర్లు..?
- జగన్ శవరాజకీయంపై జనం మండిపాటు
- విచిత్ర మానసిక స్థితిపై భయాందోళనలు

**ప్రజా ప్రభుత్వం కక్షగట్టి పార్టీ శ్రేణులు 36మందిని హత్య చేసిందంటూ వైసీపీ నేత జగన్ మోపిన అభియోగాలను తీవ్రమైన అంశంగానే పరిగణించాలి. ప్రజాస్వామ్యం పట్ల రాష్ట్ర ప్రజల విశ్వసనీయతను దెబ్బతీసే జగన్ అభియోగాలపై ప్రభుత్వమే కాదు, పౌర సమాజమూ కదలాలి. ఐదేళ్ల రాక్షస పాలనలో ప్రత్యర్థులను ఉచకోత కోసి వందల ప్రాణాలు తీసిన ఆనాటి ప్రభుత్వాధినేతగానూ జగన్‌ను బాధ్యుడిని చేయక తప్పదు. మానవ హననమే తమ రాజకీయమన్న చందంగా.. పేట్రేగిపోతున్న దుష్ట వైసీపీని నిలువరించకపోతే -ప్రజాస్వామ్యాన్ని పరిహసించడమే అవుతుంది. ఎన్డీయే సర్కారుపై హత్యల అభియోగం మోపిన జగనే -36 మృతదేహాలను తవ్వితీయాలి. హతులు వైసీపీ శ్రేణులేనంటున్న జగనే -పార్టీ నాయకుడిగా పూర్తి వివరాలు ప్రభుత్వానికి అందించడం నైతిక బాధ్యత. ఇదేదీ జరగలేదంటే -నైతిక రాజకీయాలకు జగన్ అనర్హుడే.**



అమరావతి (చైతన్య రథం): ప్రజా ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టడానికి -అలవాటుగా శవరాజకీయాన్ని ప్రయోగించి అడ్డంగా దొరికేశాడు జగన్. మాజీ సీఎం రాజకీయ విపరీత పోకడలను అసహ్యించుకుంటున్న సభ్య సమాజం.. జగన్‌ను నేరుగా అడుగుతున్న ప్రశ్న ఒక్కటే -జగన్.. ఆ శవాలెక్కడ? అని. వేలెత్తి చూపించలేని పాలన అందిస్తోన్న ఎన్డీయే సర్కారుపై అంతకంతకూ అక్కసు పెంచుకుంటున్న జగన్ -దౌర్భాగ్య రాజకీయ సంస్కృతికి తెరలేపడంపై రాష్ట్రం మండిపడుతోంది. గత ఎన్నికలలో శవరాజకీయాలతో విజయం సాధించిన జగన్.. ఇప్పుడు కూటమి సర్కారుపై బురద జల్లేందుకూ శవరాజకీయాలనే ఆశ్రయించడం విడ్డూరం కాదు. కాకపోతే, కొత్త ప్రభుత్వం గద్దెనెక్కిన మరుసటి రోజునుంచే వైసీపీ శ్రేణులను ఊచకోత కోస్తున్నారంటూ నీలిమీడియాలో పచ్చి అబద్ధాలను ప్రచారం చేయడాన్నే ప్రజలూ అసహ్యించుకున్నారు. కొత్త ప్రభుత్వాన్ని బద్నాం చేసి.. ఏపీ బ్రాండ్ ఇమేజ్‌ను నాశనం చేయడమే లక్ష్యంగా పెట్టుకున్న విధ్వంస వైసీపీ -నీలిమీడియాలో 'క్రైం కట్టుకథ'లను పతాక శీర్షికలు చేస్తూ వచ్చింది. మామూలు వర్గతగాదాల్లో భాగమైన వినుకొండ హత్యోదంతంతో వీధికెక్కిన జగన్ -కొత్త ప్రభుత్వం రాజకీయ హత్యలను ప్రేరేపిస్తోందంటూ యాగీ మొదలెట్టడం తెలిసిందే. ఎన్డీయే సర్కారు 50 రోజుల పాలనా కాలంలో 36 హత్యలు చేసిందంటూ -జాతీయస్థాయిలో రాద్ధాంతానికి ప్రయత్నించి.. తన పీకకు తానే ఉరి బిగించుకున్నాడు జగన్. 'హతుల వివరాలిస్తే.. హంతకుల భరతం పడదాం. దమ్ముంటే అసెంబ్లీకి రా, సవివరంగా చర్చిద్దాం' అంటూ శాసనసభలో ముఖ్యమంత్రి చంద్రబాబు చేసిన ప్రకటన.. జనంలోకి దూసుకుపోతోంది. రాజకీయ తారతమ్యాలు పక్కనపెట్టి నేరరహిత సమాజ ఆవిష్కరణకు కృషి చేద్దామంటూ చంద్రబాబు హుందాగా చేసిన ప్రకటన - జగన్ కపట రాజకీయాన్ని బట్టబయలు చేసింది. 'ఇవిగో కూటమి సర్కారు చేసిన హత్యలంటూ' ఢిల్లీలో జాతీయ మీడియాముందు ఫోటోలు, వీడియోలు ప్రదర్శించిన జగన్‌రెడ్డి గ్యాంగు -ఆ వివరాలను ప్రభుత్వానికి సమర్పించాలన్న చర్చ ప్రజల్లో నడుస్తోంది. నిజానికి ఫేక్ జగన్‌రెడ్డి రాజకీయం సైతం పక్కా ఫేక్ అని ప్రజలకూ తెలుసు. అందుకే -ముఖ్యమంత్రి చంద్ర బాబు సవాల్‌ను స్వీకరించి 'మడమ తిప్పని నాయకుడు' అనిపించుకోవాలని జగన్‌ను భయంకరంగా ట్రోల్ చేస్తున్నారు.

గ్రాఫిక్స్ చిత్రాలు, అర్థంపర్థంలేని వీడియోలతో ఢిల్లీలో జాతీయ మీడియాను ఫేక్ జగన్ మోసం చేశాడన్నది పక్కా నిజం. ఢిల్లీలో వైసీపీ ధర్నాకు మద్దతు ప్రకటించిన రాజకీయ పార్టీలకూ 'క్రైం కట్టుకథ'లనే వినిపించాడు జగన్. మార్ఫింగ్ విజువల్స్ చూపించి నమ్మించే ప్రయత్నమే చేశాడు. జగన్ చెబుతోన్న హత్యలు నిజమే అయితే.. దేశ రాజధానిలో చూపించిన ఆధారాలనే ప్రభుత్వానికి ఎందుకు సమర్పించరు? హత్య జరిగిన ప్రతిచోటా పోలీస్ కేసులు నమోదవుతాయి కనుక.. -ఆ వివరాలనే ప్రభుత్వానికి ఎందకివ్వరు? అన్నది ప్రజలు అడుగుతోన్న ప్రశ్న. వాస్తవానికి -జగన్ చెబుతోన్న మారణకాండ నిజమే అయితే.. 36మంది మృతదేహాలెక్కడ? అంటూ జనం ప్రశ్నిస్తున్నది అందుకే!

## అప్పుడు 35.. ఇప్పుడు 36..!?

పచ్చి అబద్ధాల రాజకీయం జగన్‌కు కొత్త కాదు. 2019 ఎన్నికలకు కొద్దిరోజుల ముందు -35 సంఖ్యతో జగన్ అనైతిక రాజకీయానికి తెరలేపడాన్ని రాష్ట్రం మర్చిపోలేదు. అప్పట్లో కేంద్ర ఎన్నికల సంఘాన్ని కలిసి రాష్ట్రంలో పోలీసు అధికారులపై ఫిర్యాదు చేసాడు జగన్. అదే సమయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు సామాజిక వర్గానికి చెందినవారికే ఏరకంగా ప్రాధాన్యత ఇస్తుందీ పచ్చి అబద్ధాల ఫిర్యాదులో పొందుపర్చాడు. 37మంది డీఎస్పీలకు పదోన్నతులు కల్పిస్తే.. అందులో చంద్రబాబు సామాజిక వర్గానికి చెందిన వారు 35మంది ఉన్నారంటూ జగన్ బురదజల్లే ప్రయత్నం చేశాడు. అయితే, జగన్ అబద్ధాలను తిప్పికొట్టిన ప్రభుత్వ వర్గాలు -డీఎస్పీ పదోన్నతుల్లో బీసీలకు పెద్దపీట వేసిన విషయాన్ని లెక్కలు సహా బయటపెట్టాయి. పదోన్నతులు అందుకున్న వారిలో అత్యధికంగా దళితులు, బీసీలు, ఎస్టీలు, ఇతర సామాజిక వర్గాలు ఉండటం గమనార్హం. తప్పుడు ప్రచారంతో అభాసుపాలైన జగన్ -నిస్సిగ్గు రాజకీయాలనే నమ్ముకోవడం.. జగన్ విపరీత ప్రవర్తనకు పరాకాష్ట. ఇప్పుడు -50రోజుల్లో 36 హత్యలు జరిగాయంటూ పచ్చి అబద్ధాలను ప్రజల్లో ప్రచారానికి పెట్టడం.. జగన్ దౌర్భాగ్య రాజకీయానికి నిదర్శనం కాకపోదు.

## ఇవీ జగన్ ముందు సవాళ్లు..?

ముఖ్యమంత్రి చంద్రబాబు విసిరిన సవాల్‌ను స్వీకరించడం జగన్‌కు పెద్ద సవాల్. 36మంది హతుల వివరాలు ప్రభుత్వానికి అందించాల్సి ఉంటుంది. రాజకీయ హత్యలేనన్న అభియోగాలు చేశాడు కనుక.. అనుమానిత హంతకుల పేర్లూ ఇవ్వక తప్పదు. అంటే.. పచ్చి అబద్ధాలను ప్రచారంలోకి తెచ్చిన జగన్ -నిజాన్ని నిరూపించాలి.. లేదూ అబద్ధాన్ని ఒప్పుకోవాలి. ఇదో పెను సవాల్. మరోపక్క -36మంది వైసీపీ శ్రేణులు రాజకీయ హత్యలకు గురైతే నైతిక బాధ్యత వహించాల్సింది పార్టీ నాయకుడే. పార్టీకి ధైర్యమివ్వాల్సలంటే.. ప్రభుత్వంపై ప్రత్యక్ష పోరాటానికి దిగడం కనీస నాయకత్వ లక్షణం. హతుల జాబితా సమాజం ముందుపెట్టి.. ప్రభుత్వంతో తాడోపేడో తేల్చుకోవాల్సి ఉంటుంది. అబద్ధాన్ని నిజంగా నమ్మించే ప్రయత్నం చేసిన జగన్.. ఇప్పుడు ఆ నిజాన్ని ఏలా నిరూపిస్తాడన్నది మరో సవాల్.

## ఇది కదా.. సిసలైన నేర చిట్టా!

జగన్ జమానాలో జరిగిన పాశవిక హత్యలు, దౌర్జన్యాలు, అక్రమ కేసులు, కూల్చివేతలను ప్రభుత్వం ఇప్పటికే తిరగతోడటం మొదలెట్టింది. ప్రభుత్వంపై బురద జల్లేందుకు జగన్ చేసిన యాగీతో మరింత సీరియస్‌గా తీసుకున్న ఎన్డీయే సర్కారు.. మొత్తం కేసుల నిగ్గు తేల్చేందుకు లోతైన అధ్యయనమే చేస్తోంది. సొంత బాబాయ్ వివేకా హత్యోదంతాన్ని రాజకీయంగా వాడుకున్న క్రూర జగన్ ఏలుబడిలో 70మంది తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు హత్యలకు గురయ్యారు. ఒక్క పల్నాడు ప్రాంతంలోనే 18మందిని హత్య చేసిన కిరాతక సర్కారు వైసీపీ. 1654మందిపై 477 కేసులు పెట్టి.. కుటుంబాలనే ఛిదిమేసిన వైసీపీ.. అప్పటి స్థానిక సంస్థల ఎన్నికల్లో 48చోట్ల అభ్యర్థులను కిడ్నాప్ చేశారు. 118 చోట్ల అభ్యర్థుల ఆస్తుల ధ్వంసానికి పాల్పడ్డారు. ముగ్గురిని హత్య చేశారు. 48మందిపై హత్యాయత్నానికి పాల్పడ్డారు. 322 మందిపై అక్రమ కేసులూ బనాయించారు.

జుడీషియల్ కస్టడీలోవున్న రఘురామకృష్ణంరాజుపై థర్డ్ డిగ్రీ ప్రయోగించింది వైసీపీ. దుగ్గిరాల మండలం తుమ్మపూడిలో యువనేత లోకేష్‌పై రాళ్లదాడికి తెగబడింది. శస్త్రచికిత్స చేయించుకున్న అచ్చెన్నాయుడిపై అక్రమ కేసులుపెట్టి నానా హింసలకు గురిచేసింది. మానసికంగా వేధించి మాజీ స్పీకర్ కోడెలను, మాస్క్ అడిగినందుకు దళిత వైద్యుడు సుధాకర్ ప్రాణాలు తీసింది. మద్యంరేట్లపై గొంతు విప్పినందుకు దళిత యువకుడు గొంతు నులిమేసింది వైసీపీనే.

ఇసుక మాఫియాను ప్రశ్నించినందుకు రాజానగరం దళిత యువకుడు శివప్రసాద్‌కు శిరోముండనం చేసిందీ వైసీపీనే. పులివెందులలో నాగమ్మపై అత్యాచారం చేసి హత్య చేసిందీ వైసీపీ ఏలుబడిలోనే. వైసీపీ వేధింపులు తాళలేకే నలుగురు సభ్యుల అబ్దుల్ సలాం కుటుంబం ఆత్మహత్యకు పాల్పడిన ఉదంతాన్ని రాష్ట్రం మర్చిపోగలదా? రేపల్లె రైల్వేస్టేషన్‌లో యువతిపై అత్యాచారం, జాతీయ చేనేత దినోత్సవం రోజున నేత వర్గానికి చెందిన న్యాయవాది సుబ్బయ్యను హత్య జరిగిందీ జగన్ వికృత పాలనలోనే. స్వాతంత్ర్య దినోత్సవం రోజునే గుంటూరు నడిబొడ్డున జరిగిన రమ్య హత్య నుంచి రామతీర్థం, అంతర్వేది, బిట్రగుంటలో దేవాలయాలపై దాడుల వరకూ -వైసీపీ పాలనా పాపమేగా? దళితుడిని చంపేసి డోర్ డెలివరీ చేసిన అనంతబాబు, దళిత యువతిపై సామూహిక అత్యాచారానికి పాల్పడిన కేసులో వెంకటరెడ్డి -ఇంకా పబ్లిక్‌లో తిరుగుతుండటం వైసీపీ వైఫల్యమేగా? ఇవన్నీ పక్కా పోలీస్ కేసులు, రికార్డులతో ఉన్న ఉదంతాలే. ప్రజా ప్రభుత్వంపై జగన్ చేస్తోన్న అభియోగాల నేపథ్యంలో.. వీటన్నిటికీ జగన్ సమాధానం చెప్పాల్సి ఉంది. మూల్యం చెల్లించుకోవాల్సి ఉంది. జగన్‌కు ఇదీ సవాలే!!

## జగన్‌పై కేసు పెట్టాలంటున్న జనం!

ప్రజలు అత్యంత విశ్వాసంతో ఎంపిక చేసుకున్న ప్రజా ప్రభుత్వంపై అబద్ధాల అభియోగాలతో దాడికి పాల్పడుతున్న జగన్‌పై కేసులు పెట్టాలన్న డిమాండ్ క్రమంగా రాష్ట్ర ప్రజలనుంచి వినిపిస్తోంది. గత ఐదేళ్ల రావణ పాలనను ఛీకొట్టి జగన్‌ను చిత్తుగా ఓడించినా.. దుష్ట రాజకీయానికి తెగబడుతున్న వైసీపీని ఉపేక్షించడం ఎంతమాత్రం సమంజసం కాదన్న వాదన వినిపిస్తోంది. నిజంగానే -రాష్ట్రంలో శాంతిభద్రతల సమస్య ఉత్పన్నమైతే అసెంబ్లీలో నిగ్గదీయాల్సిందిపోయి.. సమావేశాలనుంచి తప్పించుకు తిరిగిన జగన్‌ను -రాజకీయ పార్టీ నాయకుడిగానూ చూడకూడదన్నది రాష్ట్ర ప్రజల మాట. రాజకీయ స్వార్థం కోసం రాష్ట్ర గౌరవాన్ని మంటగలుపుతున్న జగన్‌పై ప్రభుత్వం తీవ్ర చర్యలు తీసుకోవడం ఒకఎత్తయితే.. ప్రజల ప్రాణాలపై రాజకీయం చేస్తున్న వైసీపీ వైఖరిపై న్యాయస్థానాలు సుమోటో కేసులు స్వీకరించాలంటున్న ఏపీవాసుల డిమాండ్‌ను సమర్థించక తప్పదు.



చైతన్యరథం

# వినతులతో పోటెత్తిన జనం

- భూ కబ్జాలు, భూ సమస్యలపైనే అధిక భాగం
- విద్య, ఆరోగ్య, ఆర్థిక సాయం కోసం విన్నపాలు
- పింఛన్, ఇల్లు, ఉద్యోగాలు ఇప్పించాలంటూ పలువురు వేడుకోలు
- టీడీపీ జాతీయ కార్యాలయంలో వినతులు స్వీకరించిన ఎమ్మెల్యేలు నక్కా ఆనంద్‌బాబు, నజీర్ అహ్మద్



అమరావతి(చైతన్యరథం):వివిధ సమస్యలపై అర్జీలు ఇచ్చేందుకు పలు వర్గాలకు చెందిన ప్రజలు శనివారం మంగళగిరిలోని టీడీపీ జాతీయ కార్యాలయానికి పోటెత్తారు. గత పాలకుల హయాంలో అరాచకాలను ప్రశ్నించి దాడులకు గురై.. అక్రమ కేసులతో ఇబ్బందులు పడుతున్నవారు, వైసీపీ నేతల భూ కబ్జాలకు బలై..భూ సమస్యలతో ఉక్కిరిబిక్కిరవుతున్న బాధితులు, కుటుంబ ఆర్థిక సమస్యలతో బిడ్డలను చదివించుకోలేని తల్లిదండ్రులు, ఆరోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతున్న రోగులు, అర్హతలున్నా పింఛన్ రాక ఇబ్బంది పడుతున్న అభాగ్యులు, పార్టీ కోసం తాము పడ్డ కష్టాన్ని గుర్తించి నామినేటెడ్ పదవులను ఆశిస్తున్న నేతలు పార్టీ కార్యాలయానికి తరలివచ్చారు. టీడీపీ జాతీయ ప్రధాన కార్యాలయంలో శనివారం జరిగిన గ్రీవెన్స్‌లో ప్రజల నుండి మాజీ మంత్రి, వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనంద్ బాబు, గుంటూరు ఈస్ట్ ఎమ్మెల్యే నజీర్ అహ్మద్ వినతులను అందించారు. ఈ సందర్భంగా టీడీపీ తరఫున ఆర్థిక సహాయ చెక్కులను అందించారు. ఉమ్మడి విజయనగరం జిల్లా పార్వతీపురానికి చెందిన టి. శ్రావణికి కుటుంబ పోషణ నిమిత్తం షాపు పెట్టుకోవడానికి రూ.2,00,000, గుంటూరు జిల్లా ప్రత్తిపాడు కు చెందిన కె.శేఖర్‌బాబుకు కొడుకు చదువు నిమిత్తం రూ.50,000 చెక్కులు ఇచ్చారు.

అనంతపురం జిల్లా గుంతకల్ నియోజకవర్గం ఇమాంపురం గ్రామానికి చెందిన టీడీపీ నేత వి.ఆదిరెడ్డి యాదవ్ తమ సమస్యను విన్నవించారు. గత ప్రభుత్వంలో తమ పొలాలను వైసీపీ నేతలు లాక్కోవడమే కాకుండా... అక్రమ కేసులు పెట్టి తమను తీవ్ర ఇబ్బందులు పెట్టారని..వైసీపీ నేతలు పెట్టిన అక్రమ కేసులు తొలగించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే తమపై దాడులు చేసిన వారి మీద కేసులు నమోదు చేసి న్యాయం చేయాలని కోరారు.

వైసీపీ మాజీ ఎమ్మెల్యే అంబటి రాంబాబు పిఏ బంధువులు 2020 లో తమ పొలాన్ని కబ్జా చేశారని గుంటూరు రూరల్ మండలానికి చెందిన అలా శ్రీనివాసరావు గ్రీవెన్స్ లో ఫిర్యాదు చేశారు. తమ పొలాన్ని కబ్జా నుండి విడిపించాలని విజ్ఞప్తి చేశారు.

ఆంధ్రప్రదేశ్ విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధుల సహాయసంస్థ ఉద్యోగుల పదవీ విరమణ వయసు 60 సంవత్సరాల నుండి 62 సంవత్సరాలకు పెంచాలని ఆ సంఘ నేతలు గ్రీవెన్స్‌లో విన్నవించారు.

విజయవాడకు చెందిన నావూరు వెంకట రమణ రావు తాను ఎస్సీ కులానికి చెందినవాడని... తనకు వయస్సు 64 సంవత్సరాలని.. గుండె సమస్యతో బాధ పడుతున్న తనకు పింఛన్ మంజూరు చేసి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశాడు.

బాపట్ల జిల్లా వేటపాలెం మండలం చల్లారెడ్డి పాలెం పంచాయతీలోని జగన్నాథపురం ఎస్టీ కాలనీలో కమ్యూనిటీ హాల్, శ్మశానానికి ప్రహరీగోడ, కరెంట్ స్తంభాలు, సీసీ రోడ్లు మంజూరు చేయాలని రాష్ట్ర యానాది యువజన సొసైటీ ప్రెసిడెంట్ వై జాలయ్య, ఆ గ్రామ ప్రజలు గ్రీవెన్స్‌లో విజ్ఞప్తి చేశారు.

నందిగామ ఎస్టీ కాలనీలో ఇళ్ల మధ్య ఒక రైస్ మిల్లును 2018లో ఏర్పాటుచేసి 2019న ప్రారంభించారని ఇళ్ల మధ్య రైస్ మిల్లు ఉండటంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, రైస్ మిల్లును మరోచోటకు తరలించేలా చర్యలు తీసుకోవాలని ఆ కాలనీవాసులు విజ్ఞప్తి చేశారు.

విజయవాడకు చెందిన బాలినేని లోహిత్‌కు తల్లి లేదని, తండ్రి అనారోగ్యంతో ఉన్నాడని, అతడి చదువుకు సాయంచేయాలని అతని నానమ్మ గ్రీవెన్స్‌లో కన్నీటి పర్యంతం అయ్యారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యేలు.. ఆమె మనవడి చదువుకు అవసరమైన చర్యలు తీసుకున్నారు. చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం ఐరాల మండలం కొత్తపల్లి గ్రామ పంచాయతీకి చెందిన కే.బాలాజీ తన కుమారుడిపై చదువులకు ఆర్థిక సాయం అందించాలని విజ్ఞప్తి చేశాడు. ఇవే కాకుండా వందల సంఖ్యలో వివిధ సమస్యలపై అర్జీదారులు వినతులను అందించి పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.







## గ్రామ, వార్డు సచివాలయ సిబ్బంది
# రికార్డులు సక్రమంగా నిర్వహించాలి

**రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాలవీరాంజనేయ స్వామి**



ప్రకాశం జిల్లా (చైతన్యరథం): గ్రామ, వార్డు సచివాలయ సిబ్బంది రికార్డులు సక్రమంగా నిర్వహించాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి అన్నారు. శనివారం నాడు ప్రకాశం జిల్లా టంగుటూరు మండలం వల్లూరు గ్రామ సచివాలయంలో మంత్రి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అటెండె న్స్ రికార్డ్‌తో పాటు పలు రికార్డులు పరిశీలించారు. సచివాలయానికి సేవల నిమిత్తం ప్రతిరోజు ఎంత మంది వస్తున్నారు? వారికి అందిస్తున్న సేవల వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... సచివాలయ రికార్డులు, క్యాష్ బుక్‌లు మండల స్థాయి అధికారులు ఎవరూ తనిఖీ చేయడం లేదన్నారు. సిబ్బంది అందరూ రికార్డులు సక్రమంగా నమోదు చేయాలని, జనన, మరణ వివరాలతో పాటు గ్రామంలో కొత్తగా వివాహమైన వారి వివరాలు ఎప్పటికప్పుడు నమోదు చేయాలన్నారు. సిబ్బంది పనితీరు మెరుగు పరచుకోవాలని మంత్రి సూచించారు. తాత్కాలిక సదరం సర్టిఫికెట్లతో పింఛన్ తీసుకుంటున్న లబ్ధిదారులు.. కాల పరిమితి అయిపోయిన వెంటనే పర్మినెంట్ సర్టిఫికెట్ తెచ్చుకోవాలని, పర్మినెంట్ సర్టిఫికెట్ సమర్పించని వారికి పెన్షన్ నిలిపివేయాలన్నారు. నూతనంగా పింఛన్లు, ఇళ్ల నిర్మాణం, రేషన్ కార్డుల కోసం ప్రజల నుంచి వచ్చే దరఖాస్తులు స్వీకరించాలని ఆదేశించారు. మిగిలిపోయిన పింఛన్ డబ్బులు సిబ్బంది మండల కేంద్రంలోని బ్యాంకుకు వెళ్లి జమ చేస్తున్నారని, అలా కాకుండా దగ్గరలోని బ్యాంకులో జమ చేసేలా వెసులుబాటు కల్పిస్తామని అన్నారు. గ్రామంలోని వాటర్ ట్యాంక్ లో ఎప్పటికప్పుడు క్లోరినేషన్ ప్రక్రియ చేపట్టాలని మంత్రి సూచించారు.

# రూ.2.2 కోట్ల చోరీ
## గంటల్లోనే ఛేదించిన పోలీసులు



రాజమహేంద్రవరం: హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్‌కు చెందిన రూ.2.2కోట్ల చోరీ కేసును గంటల వ్యవధిలోనే పోలీసులు ఛేదించారు. నిందితుడు అశోక్‌ను అదుపులోకి తీసుకుని... డబ్బును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటన వివరాలను ఎస్పీ నర్సింహ కిశోర్ మీడియాకు వెల్లడించారు. రాజమహేంద్రవరంలోని హెచ్‌డీఎఫ్‌సీ ఏటీఎంలలో డబ్బులు నింపే ఏజెన్సీ తరపున అశోక్ పనిచేస్తున్నాడని...పక్కా ప్రణాళికతోనే అతడు నగదు ఎత్తుకెళ్లినట్లు చెప్పారు. బ్యాంకు సిబ్బంది,సెక్యూరిటీ కళ్లు గప్పి అశోక్ పరారైనట్లు తెలిపారు. ఫిర్యాదు అందగానే 5 ప్రత్యేక బృందాలుఏర్పాటుచేసి గంటల వ్యవధిలో కేసును ఛేదించినట్లు చెప్పారు. నిందితుడు విలాసాలకు అలవాటు పడి చోరీకి పథకం వేశాడని వివరించారు. ఏటీఎంలకు ఎప్పుడు ఎక్కువ డబ్బులు వస్తాయో ముందుగానే గుర్తించి చోరీ తేదీని కూడా నిందితుడు ముందుగానే నిర్ణయించుకున్నాడని తెలిపారు. సాంకేతిక ఆధారాలు... సీసీ కెమెరాల ఆధారంగా నిందితుడిని పట్టుకున్నట్లు ఎస్పీ వివరించారు. బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కపిలేశ్వరంపురం మండలం మాచరమెట్లకు చెందిన వాసంశెట్టి అశోక్‌కుమార్(27) డిగ్రీ చేశాడు. రాజమహేంద్రవరంలోని ఏటీఎంలలో నగదు నింపే హెచ్‌టీసీ అనే ప్రైవేటుఏజెన్సీ సంస్థలో తాత్కాలిక ఉద్యోగిగా పనిచేస్తున్నాడు. నగరంలోని హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకుకు సంబంధించిన 11 ఏటీఎంల్లో నగదు నింపేందుకు శుక్రవారం మధ్యాహ్నం ఏజెన్సీ ఇచ్చిన రూ.2,20,50,000 చెక్కును దానవాయిపేటహెచ్‌డీఎఫ్‌సీ శాఖకు వెళ్లి నగదుగా మార్చాడు. ఆ సొమ్ము ఇనుప పెట్టెలో సర్దుకుని వ్యక్తిగత కారులో పరారయ్యాడు. విషయం తెలిసిన బ్యాంకు అధికారులు నిందితుడిపై రాజమండ్రి వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు అతడి సెల్‌ఫోనును ట్రాక్‌చేసి శనివారం పట్టుకున్నారు. సొమ్ము మొత్తం రికవరీ చేశారు.

## అబ్దుల్ కలాంకి సీఎం చంద్రబాబు నివాళులు

అమరావతి(చైతన్యరథం): భారత మాజీ రాష్ట్రపతి, మిస్సైల్ మ్యాన్ ఆఫ్ ఇండియా, భారతరత్న ఏపీజే అబ్దుల్‌కలాం వర్ధంతి సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నివాళులర్పించారు. క్షిపణి విజ్ఞాన రంగంలో ఎనలేని సేవలందించిన కలాం...దేశ యువతకు ఆదర్శ ప్రాయులన్నారు. ఆ మహనీయుని జీవితం నుంచి అం దరం స్ఫూర్తి పొందుతామని పిలుపుఇచ్చారు.



### లోకేష్ నివాళులు

భారతరత్న, మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం వర్ధంతి సందర్భంగా విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ఘనంగా నివాళు లర్పించారు. విద్య,విజ్ఞాన,శాస్త్ర రంగా ల్లో దేశానికి కలాం చిరస్మరణీయ సేవలు అందించారని లోకేష్ కొనియాడారు.

## 3 ఎయిర్‌పోర్ట్‌ల పేర్లు మార్పుకు ఏపీ ప్రభుత్వం ప్రతిపాదన

అమరావతి: రాష్ట్రంలో మూడు విమానాశ్రయాల పేరు మార్పునకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదనలు పంపిం చింది. విజయవాడ ఎయిర్‌పోర్ట్‌ను నందమూరి తారక రామారావు ఎయిర్‌పోర్ట్‌గా, తిరుపతి ఎయిర్‌పోర్ట్‌ను శ్రీ వెంకటేశ్వర ఎయిర్‌పోర్ట్‌గా, కర్నూలు ఎయిర్‌పోర్టును ఉయ్యాలవాడ నరసింహారెడ్డి ఎయిర్ పోర్టుగా మార్చాల ని కేంద్ర విమానయాన మంత్రిత్వశాఖకు ఏపీ ప్రభుత్వం ప్రతిపాదనలు పంపింది.

## టెట్ దరఖాస్తుల గడువు పొడిగింపు ఉండదు

**- ఆగస్ట్ 3 తుది గడువు**

**- స్పష్టం చేసిన పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్**

అమరావతి: ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) దర ఖాస్తుల గడువు పొడిగించబోమని పాఠశాల విద్యాశాఖ స్పష్టం చేసింది. ఈ నెల రెండవ తారీఖున టెట్ నోటి ఫికేషన్ వెలువడిన విషయం తెలిసిందే. ఈ పరీక్షకు దరఖాస్తు చేసుకోవడానికి గడువు అగస్ట్ మూడో తేదీతో ముగియనుంది. దరఖాస్తు చేసుకోవడానికి ముగింపు తేదీని పొడిగించడం జరగదని,అర్హత కలిగిన అభ్యర్థులు గడువు తేదీ లోగా దరఖాస్తు చేసుకోవాలని పాఠశాల విద్య డైరెక్టర్ విజయరామరాజు శనివారం ఒక ప్రకటన లో తెలిపారు. ఇంతవరకు టెట్ పరీక్షకు 3,20,333 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారన్నారు. ఆన్లైన్ విధానంలో నిర్వహించే ఈ పరీక్షలు అక్టోబర్ 3వ తేదీ నుండి 20వ తేదీ వరకు జరగనున్నాయని తెలిపారు.

## రాష్ట్ర అభివృద్ధికి బీజేపీ కట్టుబడిఉంది

**- బీజేఎల్పీ నేత విష్ణుకుమార్ రాజు**

అమరావతి: రాష్ట్ర పురోభివృద్ధికి బీజేపీ కట్టుబడి ఉందని విశాఖపట్నం నార్త్ ఎమ్మెల్యే, బీజేపీ శాసనసభా పక్ష నాయకుడు విష్ణుకుమార్ రాజు అన్నారు. శనివారం మేధావుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీజేపీ శాసనసభా పక్ష నేతగా తనను ఎంపిక చేసినందుకు పార్టీ పెద్దలకు ధన్యవాదాలు తెలిపారు. 2014-19 మధ్య కూడా బీజేపీ ఫ్లోర్ లీడర్‌గా పార్టీ తనకు గొప్ప బాధ్యత ఇచ్చిందన్నారు. మరోసారి తనపై నమ్మకం ఉంచి బీజేఎల్పీ నేతగా చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. 2019-24 మధ్య రాష్ట్రం అన్ని విధాలా దిగజారిపోయే విధంగా వైసీపీ పాలన జరిగిందన్నారు. పారిశ్రామిక వేత్తలను బెదిరించి, వారెవరూ రాష్ట్రం వైపు చూడకుండా అరాచక పాలన సాగించారన్నారు. తాను కూడా జగన్ బాధితుడినేనని, తనను అనేక విధాలుగా ఇబ్బందులకి గురి చేసారని తెలిపారు. ఆర్థిక విధ్వంసా నికి పాల్పడి, రూ. 9.74లక్షల కోట్ల రుణభారం మోపార న్నారు. కాంట్రాక్టర్లకి బిల్లులు చెల్లించకుండా మానసికం గా, ఆర్థికంగా ఇబ్బందులకి గురిచేసారన్నా రు. రాష్ట్రం అత్యంత దారుణమైన పరిస్థితుల్లో ఉన్న సమయంలో చిలకలూరిపేటలో జరిగిన సభలో వికసిత్ భారత్-వికసిత్ ఆంధ్రప్రదేశ్ అంటూ ప్రధాని నరేంద్ర మోదీ ఇచ్చిన నినాదంతో మళ్లీ అందరికీ రాష్ట్ర భవిష్యత్‌పై నమ్మకం కలిగిందన్నారు. రాష్ట్ర అభివృద్ధికి బీజేపీ అన్ని విధాలా సహకరిస్తుందన్నారు. రాష్ట్ర సమస్యలను బీజేపీ దృష్టికి తీసుకొస్తే వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు.

# ప్రజల ఫిర్యాదులు స్వయంగా పరిశీలించిన పవన్

- వెంకటగిరిలో మహిళలకు వేధింపులపై తిరుపతి ఎస్పీకి ఫోన్
- గంటల వ్యవధిలో స్పందించిన పోలీసులు
- కేసులు నమోదు చేసి బైండోవర్
- అన్ని అర్జీలు క్షుణ్ణంగా చదువుతున్న డిప్యూటీ సీఎం



అమరావతి(చైతన్యరథం):రాష్ట్రవ్యాప్తంగా ప్రజల నుంచి తన కార్యాలయానికి వచ్చిన అర్జీలను, ఫిర్యా దులను శనివారం ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పరిశీలించి, చర్యలు తీసుకోవాలని సంబంధిత అధి కారులను ఆదేశించారు. తన కార్యాలయ సిబ్బంది తో కలసి ఉప ముఖ్యమంత్రి స్వయంగా ప్రతి అర్జీని క్షుణ్ణంగా చదివారు.

పంచాయతీరాజ్, గ్రామీణా భివృద్ధి, గ్రామీణ నీటిసరఫరా, పర్యావరణం, అటవీ శాఖలపై వచ్చిన అర్జీలతోపాటు ప్రజలు తాము ఎదుర్కొంటున్న ఇతర సమస్యలను, ఎదురవుతున్న ఇబ్బందులను ఫిర్యాదుల రూపంలో పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకువచ్చారు. తన శాఖల పరిధిలోని ప్రతి అంశాన్నీ అధికారులతో మాట్లాడి నిర్దేశిత వ్యవధిలో పరిష్కరించాలని పవన్ ఆదేశాలు ఇచ్చారు. ఇతర శాఖలకు సంబంధించిన అర్జీలు, ఫిర్యాదులను సంబంధిత శాఖలకు పంపించారు.

తిరుపతి జిల్లా వెంకటగిరిలోని ఎన్టీఆర్ కాలనీ, 6వ వార్డు, ఫస్ట్ లేన్ నుంచి మహిళలు, వృద్ధులు తెలియచేసిన సమస్య పవన్ కళ్యాణ్‌ని కదిలించింది. ముఠాలుగా ఏర్పడిన కొందరు యువకులు బైక్‌లపై ప్రమాదకరంగా, వేగంగా వీధుల్లో సంచరిస్తూ విద్యార్థినులను, యువతులను, మహిళలను వేధిస్తు న్నారని... వృద్ధులను భయపెడుతున్నారని లేఖ రాశారు. అదే విధంగా యువతుల ఫోటోలు తీసి ఇంటర్నెట్లో ఉంచి.. బ్లాక్ మెయిల్ చేస్తున్నారని, మద్యం తాగి ఇళ్ల ముందు భారీ శబ్దాలు చేస్తూ పాటలుపెడుతూ, ఇళ్లపై రాళ్ళు వేసి భయభ్రాంతు లకు గురి చేస్తున్నారని వాపోయారు.

సదరు యువకుల వివరాలు, బైక్స్‌పై వేగంగా సంచరిస్తున్న ఫోటోలను, వాహనాల నంబర్లను సైతం తమ ఫిర్యాదుకు జత చేశారు. ఆ యువకు లను పట్టుకొని హెచ్చరిస్తే ప్రధాన రహదారికి వస్తే దాడి చేస్తామని బెదిరించా రని తెలిపారు. ఆ యువ కులు ఒక మహిళా ఎస్ఐని సైతం వేధించారని ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు. పవన్ కళ్యాణ్ ఈ ఫిర్యాదు పై వెంటనే స్పందించి తిరుపతి ఎస్పీ సుబ్బరాయు డుతో మాట్లాడారు. వెంకటగిరిలోని ఎన్టీఆర్ కాలనీ నుంచి వచ్చిన సమ స్యను తక్షణమే పరిష్కరించాలి అన్నారు. ఆడ పిల్లలను, మహిళలను వేధించేవారిపై కఠినంగా వ్యవహ రించాలని స్పష్టం చేశారు. ఈ సమస్యపై వెంటనే దృష్టి సారిస్తామని తగు చర్యలు తీసుకొంటామని తిరుపతి ఎస్పీ తెలిపారు.

### పోలీసుల తక్షణ స్పందన

పవన్ కళ్యాణ్ తెలిపిన అంశంపై తిరుపతి ఎస్పీ సుబ్బరాయుడు స్పందించి సంబంధిత డివిజన్ అధి కారులకు ఆదేశాలు ఇచ్చారు.దీంతో స్థానిక పోలీసు అధికారులు వెంకటగిరి ఎన్టీఆర్ కాలనీకి వెళ్ళి అక్కడి ప్రజలతో మాట్లాడి...వారిని వేధిస్తూ ఇబ్బంది పెడుతున్న వారి వివరాలు నమోదు చేసుకున్నారు. బైక్‌లపై మితిమీరిన వేగంతో ప్రమాదకరంగా సంచ రిస్తూ వేధిస్తున్నవారిని పట్టుకొని కేసులు నమోదు చేసి బైండోవర్ చేశారు.

# అక్రమాలకు పాల్పడ్డ అధికారులపై చట్టపరంగానే చర్యలు

**- స్పష్టం చేసిన మంత్రి కొల్లు రవీంద్ర**

మచిలీపట్నం: గత ఐదేళ్లుగా సాగిన అరాచక వైసీపీ పాలనలో టీడీపీ, జనసేన, బీజేపీ నేతలు, కార్యకర్తలను అక్రమ కేసులతో వేధించిన అధికారు లు, పోలీసులపై చట్టపరంగానే చర్యలు ఉంటాయని ఏపీ గనులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర స్పష్టం చేశారు. జగన్ హయాంలో వ్యవస్థలన్నింటినీ నిర్వీర్యంచేసి ఇష్టమొచ్చినట్లు వాడుకున్నారని మంత్రి ఆరోపించారు. ముఖ్యంగా కొంతమంది పోలీసులు అయితే వైసీపీ కార్యకర్తల్లా పని చేశారని మండి పడ్డారు. అన్యాయంగా కూటమి నేతలపై కేసులు పెట్టారని, జైళ్లల్లో వేధింపులకు గురి చేశారని ధ్వజ మెత్తారు. టీడీపీ అధినేత చంద్రబాబును సైతం 50 రోజులకు పైగా జైల్లో పెట్టి మానసిక క్షోభకు గురి చేశారని మండిపడ్డారు. మచిలీపట్నంలో శనివారం జిల్లాపరిషత్ సర్వసభ్య సమావేశంలో కొల్లు రవీంద్ర పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా అభివృద్ధి, చేప ట్టాల్సిన పనులపై ప్రజాప్రతినిధులు, అధికారులతో మంత్రి కొల్లు రవీంద్ర చర్చించారు.



### వైసీపీ కార్యకర్తల్లా పోలీసులు

ఈ సందర్భంగా మంత్రి కొల్లు రవీంద్ర మాట్లా డుతూ.. వైసీపీ ప్రభుత్వంలో అన్ని ప్రభుత్వ శాఖల ను జగన్‌మోహన్‌రెడ్డి నిర్వీర్యం చేశారన్నారు. పోలీసు సిబ్బందిని అప్పటి ముఖ్యమంత్రి వైసీపీ కార్యకర్తల్లా గా మార్చుకున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో అసలు పరిపాలనే లేకుండా చేశారు. నిధులు ఇవ్వకుండా స్థానిక సంస్థల ప్రజాప్రతినిధుల హక్కులు కాల రాశారు. గత ప్రభుత్వంలో మంత్రులు, ఎమ్మెల్యేలు తిట్టిన బూతు పురాణాన్ని ప్రజలు విన్నారు. అందుకే ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు కూటమికి అఖండ విజయం అందించారు. పోలీసులను భయపెట్టి ఇష్టం వచ్చినట్లుగా పని చేయించుకున్నారు. కొంత మంది పోలీసులు అయితే పూర్తిగా వైసీపీ కార్య కర్తల్లా పని చేశారు. కూటమి ప్రభుత్వంలో పోలీసు లు చట్టప్రకారమే పని చేస్తారని హామీ ఇస్తున్నా. నిబంధనలకు విరుద్ధంగా పని చేసిన అధికారులపై భవిష్యత్‌లో చర్యలు తీసుకుంటామని కొల్లు రవీంద్ర హెచ్చరించారు.

### మద్యం, ఇసుకలో అంతులేని దోపిడీ

జగన్ హయాంలో అక్రమ మద్యం,ఇసుక దోపిడీ విచ్చలవిడిగా సాగింది. డిస్టిలరీలను నిర్వీర్యం చేసిన వైసీపీ నేతలు స్వార్థ ప్రయోజనాల కోసం సొంత కంపెనీలు, బ్రాండ్లు సృష్టించి కల్తీ మద్యంతో పేదల ఆరోగ్యాలతో ఆటలాడుకున్నారు. కల్తీ మద్యంతో ఎంతో మంది ప్రాణాలు పోవడానికి కారణం అయ్యారు. వైసీపీ విధానాల వల్లే ఏపీలో గంజాయి, అక్రమ మద్యం పెరిగిపోయింది. మద్యం అమ్మకాల్లో రూ.99వేల కోట్లు నగదు రూపంలోనే వచ్చినట్లు ఎక్సైజ్ శాఖపై సీఎం చంద్రబాబు విడుదల చేసిన శ్వేతపత్రంలో వెల్లడయ్యింది. ఇకపై రాష్ట్రంలో అలాంటి పరిస్థితులకు స్వస్తి పలుకుతాం. కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి, సంక్షేమం జోడెద్దుల్లా పరుగులు తీస్తాయని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు.

# టీటీడీ అదనపు ఈవోగా వెంకయ్య చౌదరి బాధ్యతల స్వీకరణ

తిరుమల: టీటీడీ అదనపు ఈవోగా వెంకయ్య చౌదరి శనివారం తిరుమలలో బాధ్యతలు స్వీకరించారు. వెంకయ్యచౌదరి తలనీలాలు సమర్పించి, క్షేత్ర సంప్రదాయ ప్రకారం ముందుగా భూ వరాహస్వామిని, అనంతరం శ్రీవారిని దర్శించుకున్నారు. దర్శనాంతరం రంగనాయకుల మండపంలో అదనపు ఈవో గా బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తిరుమల శ్రీవారి ఆలయంలో అదనపు ఈవోగా బాధ్యతలు స్వీకరించడం ఆనందంగా ఉందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాకు కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని భక్తులకు సేవ చేస్తానన్నారు. భక్తుల మెరుగైన సౌకర్యాలు కల్పించటంపై దృష్టి సారిస్తానన్నారు. సామాన్య భక్తులకు స్వామివారం దర్శనం కల్పించేందుకు అధికారుల సమన్వయంతో మరింత మెరుగైన చర్యలు చేపట్టేందుకు ప్రయత్నిస్తానన్నారు.





# జనం సొమ్ము సాక్షి పాలు

పెట్టుబడులకు, కట్టుకథలకు పుట్టిన విషపుత్రిక సాక్షి పత్రికకు ఐదేళ్ల పాటు ప్రజాధనాన్ని దోచిపెట్టారు. సాక్షితో పాటు ఆంధ్రప్రదేశ్ లో ప్రజలు చూడని, చదవని పత్రికలకు సైతం కోట్లాది రూపాయలు ప్రకటనల రూపంలో చెల్లించారు. పేరున్న ఆంగ్ల పత్రిక ఎన్నికల సమయంలో జగన్ రెడ్డికి 175 అసెంబ్లీ, 25 పార్లమెంట్ సీట్లు వస్తున్నట్లుగా అబద్ధాలను, అసత్యాలను, అర్ధసత్యాలను వండివార్చింది. ప్రజల మెదళ్లల్లో విషబీజాలు నాటే ప్రయత్నం చేశారు. ప్రజలకు ఇష్టం లేకపోయినా సచివాలయాలకు, అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు పత్రికను చేరవేశారు. వాలంటీర్ల ద్వారా అమ్మించారు. చివరగా సాక్షి పత్రిక ఎక్కువగా చిల్లర దుకాణాల్లో పొట్లాలు కట్టడానికి తప్పితే చదవడానికి ఎవరికీ కనీసం ఉపయోగపడలేదు. అధికారం పోయిన తర్వాత కూడా జగన్‌రెడ్డికి కానీ, సాక్షి పత్రిక సిబ్బందికి బుద్ధి వచ్చినట్లు లేదు. ప్రజలిచ్చిన తీర్పును చూసైనా వాళ్ల ఆలోచనా విధానం మారలేదు. తల్లికి వందనం కార్యక్రమంపై దుష్ప్రచారం చేశారు. ఒక బిడ్డకే అంటూ అబద్ధాలను వండివార్చారు. ఎన్నికల ముందు కూడా కూటమి సీట్ల కేటాయింపుపై విషం చల్లారు.

జగన్ తన సొంత పత్రికకు ఐదేళ్లపాటు జనం సొమ్మును దోచిపెట్టారనే వాస్తవం అసెంబ్లీ సాక్షిగా బహిర్గతమైంది. గత ప్రభుత్వంలో సాక్షి పత్రికకు ఏకంగా రూ.371 కోట్ల విలువైన ప్రకటనలు ఇచ్చారు. మిగిలిన అన్ని పత్రికలకూ కలిపి రూ.488 కోట్ల విలువైన ప్రకటనలు జారీ చేశారు. ఆంధ్రజ్యోతికి ఉద్దేశపూర్వకంగా ప్రకటనలు ఇవ్వలేదు. ప్రభుత్వం ప్రకటనల జారీలో సర్క్యులేషన్‌ను ప్రాతిపదికగా తీసుకోలేదు. పక్షపాత ధోరణితోనే ప్రకటనలు జారీ చేశారు. జీవో 431 ప్రకారం ప్రకటనల జారీలో ఐ అండ్ పీఆర్ శాఖ విచక్షణాధికారాన్ని దుర్వినియోగం చేసి అడ్డగోలుగా ప్రకటనలు ఇచ్చారు. ఈ ఒక్క శాఖ నుంచే కాకుండా ఇతర శాఖల నుంచి కూడా భారీగా సాక్షికి ప్రకటనలు ఇచ్చారు. ఈనాడు లాంటి పత్రికలు జగన్ రెడ్డి బిల్లులు ఇవ్వట్లేదనే కారణంతో ప్రకటనలు వద్దన్నాయి. ఇది పెద్ద కుంభకోణం. ఐ అండ్ పీఆర్ కమిషనర్‌గా పనిచేసిన విజయ్‌కుమార్ రెడ్డిని రిలీవ్ చేయకుండా విచారణ చేపట్టాల్సిన అవసరం ఉంది.

ప్రకటనల రూపంలో సాక్షికి దోచిపెట్టిన విషయం వెల్లడికాకుండా శాసనసభలో సంబంధిత మంత్రిని సైతం అధికారులు తప్పు దారి పట్టించారు. సచివాలయాలకు బలవంతంగా సాక్షి పత్రిక వేయించారు. జగన్ భజన కోసమే గత ప్రభుత్వం మొత్తం ప్రకటనలకు రూ.859 కోట్లు ఖర్చు చేశారు. సర్క్యులేషన్ లేని పత్రికలకు కూడా భారీగా ప్రకటనలు ఇచ్చారు. రూ.120 కోట్లు డిజిటల్ కార్పొరేషన్‌కు ఇచ్చారు. సమాచార పౌర సంబంధాల శాఖలో జగన్ హయాంలో పని చేసిన అధికారులే కీలక స్థానాల్లో కొనసాగుతున్నారు. సాక్షి ఛానల్‌కు కూడా కోట్లలో జనం సొమ్ము గుమ్మరించారు. జిల్లా స్థాయిలోనూ జగన్ పత్రికకు ఇష్టానుసారంగా ప్రకటనలు ఇచ్చారు. ఇవన్నీ కలిపితే వేలకోట్ల కుంభకోణం బయటపడుతుంది.



మన్నవ సుబ్బారావు
*టీడీపీ సీనియర్ నేత, గుంటూరు మిర్చియార్డు మాజీ చైర్మన్*

ప్రజాస్వామ్యంలో ప్రజలు అధికారం ఇచ్చింది ప్రజా ప్రయోజనాలు నెరవేర్చడం కోసం. అయితే అధికారాన్ని అడ్డుపెట్టుకుని జగన్ తన రాజకీయ, ఆర్థిక ప్రయోజనాలు నెరవేర్చుకున్నారు. తండ్రి అధికారాన్ని అడ్డంపెట్టుకొని సీకిరి-నాకరి పద్ధతిలో రూపాయి పెట్టుబడి లేకుండా, ఎక్కడా ఋణం తీసుకోకుండా రూ.1,250 కోట్లతో మీడియా సామ్రాజ్యం ఏర్పాటు చేసుకొని అటు రాజకీయ ప్రయోజనం,ఇటు ఆర్థిక ప్రయోజనం పొందారు. జనం కోసం మీడియా కాకుండా, జగన్ కోసం మీడియా ఏర్పాటు చేసుకొన్నారు. తాను ప్రజలను ఎంతో ఉద్ధరించినట్లు పత్రికా ప్రకటనల ద్వారా సొంత మీడియాకు ప్రజా ధనాన్ని దోచిపెట్టారు. సొంత మీడియాకి ఆర్థిక లబ్ధి చేకూర్చాలన్న స్వార్థంతో ఇతర మీడియా సంస్థలను నిర్వీర్యం చేయాలన్న లక్ష్యంతో ప్రభుత్వ ప్రకటనలను తన సొంత మీడియాకు ఇచ్చి ఆర్థిక లాభాలు పొందారు. సుప్రీంకోర్టు మార్గదర్శకాలను యథేచ్ఛగా ఉల్లంఘించారు.

జనం నుంచి పన్నులు, సుంకాలు, ధరలు, చార్జీలు రూపంలో పిండుకొని ప్రకటనల ద్వారా సొంత పత్రికకు దోచి పెట్టారు. భయంకరమైన ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటూ, ఇష్టానుసారం అప్పులు తెచ్చి ప్రజాధనం దుర్వినియోగం చేశారు. ప్రతి పథకాన్ని రెండు భాగాలు చెయ్యడం, దానికి బటన్ నొక్కి నిధులు విడుదల చేసే కార్యక్రమం పెట్టుకోవడం, దానికి పత్రికా ప్రకటనలు ఇవ్వడం, బటన్ నొక్కిన ప్రతిసారీ సాక్షికి కోట్ల రూపాయలు దోచిపెట్టడమే కొత్త పథకం ముఖ్య ఉద్దేశం. ఉదాహరణకు జగనన్న విద్యా దీవెన కింద మూడు నెలలకోసారి నిధులు విడుదల చేయడం, బటన్ నొక్కిన ప్రతిసారీ ప్రకటనల ద్వారా సాక్షి పేపర్ కి లబ్ధి చేకూర్చారు. రైతు భరోసా పథకం కూడా మూడు విడతలు విడుదల చేస్తారు. ఆ పథకానికి అంతే మూడు సార్లు ప్రకటనలు ఇస్తూ సాక్షి ఖజానా నింపారు.

జగన్ రెడ్డి ఏవైనా కొత్త పథకాలు ప్రారంభించినా, ఏదైనా విజయం సాధించినా ప్రభుత్వం ప్రకటనలు ఇవ్వడంలో అర్థం వుంది. దానిని ఎవరు తప్పు పట్టరు. ప్రకటనలు ఇవ్వాల్సిందే. ఒక పక్కన ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు కూడా సకాలంలో చెల్లించలేని పరిస్థితిలో ఉండి, వేలకోట్ల అప్పులు చేస్తూ, ప్రజలపై విపరీతమైన పన్నుల భారం మోపారు. మరో పక్కన ఉన్న పథకాల కోతలు పెడుతూ, పాత పథకాలకే కొత్త రంగులద్దారు. పేర్లు మార్చి పదే,పదే ప్రకటనలిస్తూ ప్రజాధనం దారి మళ్లించడం ఎంత వరకు సమర్థనీయం? ప్రకటనల ద్వారా సొంత మీడియాకు లబ్ధి చేకూర్చేందుకు మాత్రం ఆర్థిక ఇబ్బందులు ఉండవు. సంక్షేమ పథకాలు అమలు చేయడం జగన్ ప్రభుత్వం కొత్తగా కనిపెట్టినట్లు, గతంలో ఇంకెవరు పథకాలు అమలు చెయ్యనట్లుగా వ్యవహరించారు. ప్రజలను మాయ చెయ్యడానికి, దాని ద్వారా సొంతమీడియాకు లబ్ధి చెయ్యడానికి ఇదొక పన్నాగం. ఫన్నీ ప్రజాధనం దోపిడీ చేశారు.

పత్రిక నిర్వహణకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రజాధనం సమకూర్చిపెట్టారు. రాష్ట్రంలో కాంట్రాక్టర్లకు, సప్లయర్లకు రూ.లక్ష కోట్లకుపైగా బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి. కానీ సాక్షికి పేపర్‌కి మాత్రం ఒక్క రూపాయి పెండింగ్ బిల్లు ఉండదు. కోట్ల విలువైన ప్రకటనలు ఇస్తారు ఆ వెంటనే బిల్లులు ఆలస్యం కాకుండా ఆగమేఘాల మీద ముఖ్యమంత్రి సొంత మీడియాకు చెల్లించారు. ఇదే కాకుండా వాలంటీర్లకు సేవారత్న, సేవా వజ్ర అంటూ అవార్డుల పేరుతో రూ.485.44 కోట్లు దోచిపెట్టారు. సాక్షి పత్రికను కొనుగోలు కోసం ఒక్కో వాలంటీర్‌కు నెలకు రూ.200 చొప్పున చెల్లించేందుకు జీవో జారీ చేశారు. రాష్ట్రంలో దాదాపు 2.66 లక్షల మంది గ్రామ,వార్డు వాలంటీర్లు వున్నారు. వీరికి ప్రతినెలా రూ.200 చొప్పున వందల కోట్లు దోచిపెట్టారు. ప్రభుత్వ డబ్బును వాలంటీర్లకు ఇచ్చి వారితో సొంత పత్రిక సాక్షి కొనుగోలు చేసేలా చేసి, తిరిగి ఆ డబ్బు సాక్షికి చేరేలా పథకం రూపొందించారు.

పథకాలలో వున్న పస, నిజం ఏమిటో ప్రజలకు అర్థం కావడంతో ప్రజలను మరింత మభ్యపెట్టేందుకు ప్రభుత్వం ప్రకటనల హోరు మరింత పెంచింది. 2024 జనవరి నుంచి జూన్ వరకు ఆరు నెలల్లో 51.31 కోట్ల రూపాయలను సాక్షి ఖజానాకు తరలించినట్లు సమాచారం. రాష్ట్రాభివృద్ధి కోసం జగన్‌కు ప్రజలు అధికారం ఇస్తే... సొంత ప్రయోజనాలు నెరవేర్చుకునేందుకే తన సమయాన్నంతా వెచ్చించారు. ప్రతిపక్ష నేతగానూ స్వీయ ప్రయోజనాలకే పెద్దపీట వేస్తున్నారు. ప్రజా సమస్యలపైన, రాష్ట్రానికి రావాల్సినటువంటి నిధులపైన ఢిల్లీలో ధర్నా చేయాల్సిన జగన్ రెడ్డి.. సొంత రాజకీయ ప్రయోజనాల కోసం వెంపర్లాడుతున్నారు. ప్రతిపక్షహోదా రావాలని న్యాయస్థానాలను ఆశ్రయిస్తున్నారు. అసెంబ్లీకి రాకుండా పలాయనం చిత్తగించారు. సాక్షి పత్రికకి దోచిపెట్టి నిధుల దుర్వినియోగానికి పాల్పడ్డ జగన్‌రెడ్డి, ఆయన సతీమణి భారతిరెడ్డిపై విచారణ జరిపించి తగిన చర్యలు తీసుకోవాలి.



## జగన్‌రెడ్డి ఓ ఆర్థిక ఉగ్రవాది

**- పథకాల పేరుతో అప్పులు తెచ్చి అడ్డగోలుగా దోపిడీకి పాల్పడ్డాడు**
**- అసెంబ్లీ సమావేశాల నుంచి తప్పించుకోవడానికే ఢిల్లీలో దొంగ దీక్షలు**
**- 36 మందిని చంపేశారంటూ అబద్ధాలు చెబుతున్న జగన్ పై సుమోటోగా కేసు నమోదు చేయాలి**
**- జగన్ రెడ్డి తీరుపై మండిపడ్డ మాజీ మంత్రి దేవినేని**

విజయవాడ (చైతన్యరథం): ఐదేళ్లలో జగన్ రెడ్డి ఆర్థిక విధ్వంసం రూ.12,93,216 కోట్లు అని, రాష్ట్రాన్ని అప్పుల సుడిగుండంలోకి వైసీపీ ప్రభుత్వం నెట్టిందని మాజీమంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. దోచుకోవడమే లక్ష్యంగా వైసీపీ పాలన సాగిందన్నారు. ఈ మేరకు శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ... ప్రజలు ఇచ్చిన తీర్పు పట్ల జగన్‌రెడ్డిలో ఏమాత్రం పశ్చాత్తాపం లేకుండా... అసెంబ్లీ రాకుండా విధ్వంసకర కార్యక్రమాలకు పాల్పడుతూ మరోసారి తన నైజాన్ని బయటపెట్టుకున్నారని మండిపడ్డారు. అవినీతిపరుడు, నేరస్థుడు అయిన వ్యక్తిని శాసనమండలిలో నాయకుడిగా ఎన్నుకోవడం జగన్‌లోని నేర ప్రవృత్తిని బయటపెడుతుందన్నారు. చెరువు మీద అలిగినవాడి పరిస్థితి ఏమైందో నేడు అసెంబ్లీపై అలిగిన జగన్ పరిస్థితి కూడా అంతే అవుతుందని ఎద్దేవా చేశారు. ఐదేళ్లలో జగన్‌రెడ్డి రూ.12,93,216 కోట్ల ఆర్థిక విధ్వంసం చేశాడని, ప్రజలపై రూ.9,74,556కోట్ల భారం మోపడంతో పాటుగా ఏడాదికి చెల్లించాల్సిన అసలు ం వడ్డీ రూ.71,881 కోట్లుగా ఉందన్నారు. రూ.100 ఆదాయానికి రూ.113 ఖర్చు పెట్టాల్సిన పరిస్థితి ప్రస్తుతం దాపరించిందని మండిపడ్డారు. పథకాల పేరుతో అప్పులు తెచ్చి అడ్డగోలుగా దోచుకున్నారని, సంక్షేమం పేరు చెప్పి ఒక చేత్తో రూ.10 ఇచ్చి మరో చేత్తో రూ.100 దోపిడి చేవారని అన్నారు. జగన్ ప్రభుత్వ నిర్వాకంతో ప్రస్తుతం పంచాయితీల్లో బ్లీచింగ్ కొనేందుకు కూడా డబ్బుల్లేవని ఆవేదన వ్యక్తం చేశారు. గడిచిన ఐదేళ్ల పాటు రాష్ట్రాన్ని అన్ని విధాలుగా సర్వనాశనం చేసిన వైసీపీకి ప్రజలు మొన్నటి ఎన్నికల్లో గట్టిగా బుద్ధి చెప్పారని, వైసీపీని 11 సీట్లకు పరిమితం చేస్తే నాకు ప్రధాన ప్రతిపక్ష హోదా ఇవ్వండి అంటూ న్యాయస్థానాలకు ఎక్కడం సిగ్గుచేటున్నారు. ఆర్థిక విధ్వంసానికి సమాధానం చెప్పే పరిస్థితిలో లేని జగన్‌రెడ్డి... తన హయాంలో విధ్వంసం చేసిన పోలవరం ప్రాజెక్టు గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. గోదావరి విస్తీర్ణం 2400 మీటర్లు అంటూ కొత్త భాష్యం చెబుతున్న జగన్ రెడ్డి... ఎప్పుడు ఇంజనీర్ అవతారం ఎత్తాడో అర్థం కావడం లేదన్నారు. నాడు కమీషన్ల కక్కుర్తితో పోలవరం ప్రాజెక్టులో ఏజెన్సీలను మార్చిన జగన్... తన మూర?త్వంతో తీసుకున్న నిర్ణయం వల్ల డయాఫ్రం వాల్ దెబ్బతిందన్నారు. ఓటమి నైరాశ్యంలో ఉన్న వైసీపీ శిబిరం ప్రస్తుతం రాష్ట్రంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా వ్యవరిస్తుందని, రెండు నెలలు కూడా నిండని కూటమి ప్రభుత్వంపై అసత్య ఆరోపణలు చేస్తూ ఢిల్లీలో ధర్నాలు చేయడం మతిలేనిపని ధ్వజమెత్తారు. 36 మంది వైసీపీ కార్యకర్తలను ఎన్డీయే కూటమి ప్రభుత్వం పొట్టనబెట్టుకుందని ఢిల్లీ మీడియాకు అసత్యాలు చెప్పిన జగన్‌రెడ్డిపై హైకోర్టు సూమోటోగా కేసు నమోదు చేయాలని దేవినేని ఉమా డిమాండ్ చేశారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు అదుపులో ఉన్నాయని, వైసీపీ కార్యకర్తలు కవ్వింపు చర్యలకు పాల్పడితే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని దేవినేని ఉమా హెచ్చరించారు.

## ఆర్.ఎం.పి మల్లికార్జున రెడ్డిపై చర్యలు తీసుకోవాలి

**- సూది మందు వికటించి ఒక వ్యక్తి మృతి**
**- ఘటనపై స్పందించిన ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు**
**- బాధిత కుటుంబాన్ని ఆదుకుంటామని భరోసా**



వినుకొండ (చైతన్యరథం): అసమర్థ వైద్యంతో పేద రైతు కూలీని బలి తీసుకున్న ఆర్.ఎం.పి మల్లికార్జున రెడ్డిపై అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే జీవీ అంజనేయులు కోరారు. వినుకొండ ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీలో ఉన్న రైతు శ్రీను మృతదేహాన్ని ఎమ్మెల్యే పరిశీలించి వివరాలను అక్కడి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జీవి ఆంజనేయులు మాట్లాడుతూ... నూజెండ్ల మండలం బుర్రిపాలెం గ్రామానికి చెందిన మేకలు కాసుకునే పేద రైతు కూలీ తాటి శ్రీను (32) కాలికి కురుపు (గడ్డ) రావడంతో శనివారం రవ్వారంలోని ఆర్.ఎం.పి వైద్యులు మల్లికార్జున రెడ్డి వద్దకు వెళ్లగా కాలిపై కురుపును తొలగించి ఇంజక్షన్ చేయడంతో శ్రీను శరీరమంతా దద్దులు, వాంతులు కావడంతో కుటుంబ సభ్యులు శ్రీనుని వినుకొండ తరలిస్తుండగా మృతి చెందడం బాధాకరమన్నారు. కాలికి కురుపుతో వెళ్లిన శ్రీనుకు ఆర్.ఎం.పి ప్రాథమిక అందించకుండా, నిబంధనలకు విరుద్ధంగా కురుపు గడ్డ తొలగించడం, ఇంజక్షన్ చేయడంతో అది వికటించి చనిపోవడం జరిగిందన్నారు. ఆర్.ఎం.పి మల్లికార్జునరెడ్డి అసమర్థ వైద్యంతో పేద రైతు కూలీ ప్రాణం పోయి భార్య, నలుగురు పిల్లలు అనాథలుగా మారారన్నారు. శ్రీను మరణానికి కారకుడైన ఆర్.ఎం.పి మల్లికార్జునరెడ్డిపై సంబంధిత అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు మాట్లాడుతూ... ఆర్ఎంపీ పరిధిని దాటి కురుపు గడ్డను తొలగించడం, నొప్పితో బాధపడుతున్న శ్రీనుకి ఎక్స్పైరిడి డేట్ ఇంజక్షన్ చేయటం వలన అది వికటించి చనిపోయాడని, ఆర్.ఎం.పి మల్లికార్జునరెడ్డిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.

# జగన్ దుర్మార్గాలను ఎండగట్టేందుకే శ్వేతపత్రాలు విడుదల




- 36 మందిని కూటమి ప్రభుత్వం చంపిదంటూ జగన్‌రెడ్డి దుష్ప్రచారం
- వైసీపీ అసత్యాలు, అబద్ధాలపై హైకోర్టు సుమోటుగా కేసు నమోదు చేయాలి
- డిమాండ్ చేసిన టీడీపీ మాజీమంత్రి నెట్టెం రఘురామ్

జగ్గయ్యపేట (చైతన్యరథం): జగన్ ఐదేళ్ల దుర్మార్గ పాలన నుంచి రాష్ట్ర ప్రజలు విముక్తులు అయ్యారని, వైసీపీ పరిపాలనలో జరిగిన విధ్వంసాన్ని ప్రజలకు తెలియజెప్పేందుకే ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు వివిధ శాఖలపై వరుసుగా శ్వేతపత్రాలను విడుదల చేశారని మాజీమంత్రి, ఎన్టీఆర్ జిల్లా టీడీపీ అధ్యక్షుడు నెట్టెం రఘురామ్ వ్యాఖ్యానించారు. ఈ మేరకు శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ... ఐదేళ్ల విధ్వంసకర పరిపాలనలో రాష్ట్రంలోని అన్ని వ్యవస్థలు సర్వనాశనం అయ్యాయని, దోచుకోవడమే లక్ష్యంగా వైసీపీ నాయకులు బరితెగించి ప్రవర్తించారని మండిపడ్డారు. సంక్షేమం పేరుతో విచ్చలవిడిగా అప్పులు తెచ్చిన జగన్ ప్రభుత్వం... నిధులను దారి మళ్లించి దోచుకుందన్నారు. ఒక చేత్తో రూ.10 ఇచ్చి మరో చేత్తో రూ.1000 లాక్కున్న వైసీపీ ప్రభుత్వ హయాంలో రూ.10 లక్షల కోట్ల మేర అప్పులు ఎందుకు చేశారో చెప్పాలన్నారు. రాష్ట్రంలో ఒక్క అభివృద్ధి కార్యక్రమం గత ఐదేళ్లలో చేపట్టలేదని, ఒక్క పరిశ్రమ స్థాపించలేదని, కొత్తగా ఏ ఒక్క నిరుద్యోగికి ఉద్యోగం కల్పించలేదు... మరి తెచ్చిన అప్పులన్నీ ఏమైయ్యాయని రఘురామ్ ప్రశ్నించారు. రాష్ట్రానికి ప్రధాన ఆదాయ వనరులైన అమరావతి, పోలవరం ప్రాజెక్టులను జగన్ సర్వనాశనం చేశారని, మద్యం పాలసీ పేరుతో సొంత జే బ్రాండ్లను అమ్మి ప్రజల రక్తమాంసాలతో వ్యాపారం చేశారని ధ్వజమెత్తారు. విద్యుత్ ఛార్జీలు సవరణ పేరుతో 9 సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి పేద ప్రజలపై భారం మోపడమే కాకుండా... అధిక విద్యుత్ ఛార్జీలు వస్తున్నాయంటూ పేదల పింఛన్లు తొలగించడం దుర్మార్గమన్నారు.

నూతన ఇసుక పాలసీ పేరుతో తన అనుయాయులకు రాష్ట్రంలోని రీచ్‌లను కట్టబెట్టి రాష్ట్రంలో సామాన్యుడికి ఇసుకను అందుబాటులో లేకుండా చేశారని అన్నారు. విశాఖ రాజధాని అంటూ అక్కడ పెద్దఎత్తున భూములు దోచుకున్న వైసీపీ నాయకులు... ప్రకృతిని నాశనం చేస్తూ తన విలాసాల కోసం రూ.500 కోట్లతో రుషికొండపై భవన ప్యాలెసులు కట్టుకున్నారని అన్నారు. పేదవాడి రక్తాన్ని జలగలా పీల్చిపిప్పి చేసిన జగన్... ప్రశ్నించిన వారిని చంపడం, ఎదురు తిరిగిన వారిపై అక్రమ కేసులు పెట్టి గత ఐదేళ్లలో రాష్ట్రాన్ని రావణకాష్టంగా మార్చేశారని నెట్టెం రఘురామ్ ఆవేదన వ్యక్తం చేశారు. జగన్ ప్రభుత్వ అరాచకాల్ని భరించిన ప్రజలు మొన్నటి ఎన్నికల్లో చావుదెబ్బకొట్టారని, కొత్త ప్రభుత్వం ఏర్పాటై రెండు నెలలు గడవక ముందే రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణించాయంటూ ఢిల్లీలో జగన్ ఆందోళనలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. 36 మంది వైసీపీ కార్యకర్తలను ఎన్డీయే ప్రభుత్వం హత్య చేసిందంటూ ఆరోపణలు చేస్తున్న జగన్‌పై సూమోటోగా కేసు నమోదు చేయాలని రఘురామ్ కోరారు. జగన్ ఎన్ని డ్రామాలు వేసిన ప్రజలు ఎవరూ ఆయనను నమ్మే పరిస్థితి లేదని నెట్టెం రఘురామ్ వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో నూజివీడు నియోజకవర్గ రాష్ట్ర పరిశీలకుడు గింజుపల్లి రమేష్, ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధులు తాళ్లూరు వెంకటేశ్వర్లు, షేక్ అన్వర్, కౌన్సిలర్ నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షులు కన్నెబోయిన రామలక్ష్మి, మాజీ జెడ్పిటిసి అన్నేబోయిన రాణి, జగ్గయ్యపేట తెలుగుదేశం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి దేవిడ్ తదితరులు పాల్గొన్నారు.

# నాడు పంచాయతీరాజ్ సభ్యులే నేడు ప్రజాప్రతినిధులు

*కష్టపడిన వారందరికి తగిన గుర్తింపు ఉంటుంది : వెల్లడించిన వై.వీ.బీ రాజేంద్రప్రసాద్*



విజయవాడ (చైతన్యరథం): 14,15వ ఆర్థిక సంఘాల ద్వారా కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంలోని 12,918 గ్రామపంచాయతీలకు కేటాయించిన నిధులను నాడు వైసీపీ ప్రభుత్వం దొంగిలించి తన సొంత అవసరాలకు వాడుకుందని, ఆ నిధుల సాధన కోసం రాష్ట్రవ్యాప్తంగా ఎన్నో ఏళ్లుగా చేపట్టిన ఉద్యమ, పోరాటాలకు ఫలితాలు రాబోతున్నాయని వై.వీ.బీ రాజేంద్రప్రసాద్ వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో నూతనంగా ఏర్పాటైన ఎన్డీయే కూటమి ప్రభుత్వంలో ఎంపీలుగా, ఎమ్మెల్యేలుగా ఎన్నికైన వారిలో పంచాయతీరాజ్ ఛాంబర్ సభ్యులు కూడా ఉండటం సంతోషంగా ఉందన్నారు. శనివారం విజయవాడలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో వై.వీ.బీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వై.వీ.బీని పలువురు నేతలు సన్మా నించారు. అనంతరం వై.వీ.బీ మాట్లాడుతూ... గత వైసీపీ ప్రభుత్వంలో పంచాయతీల నిధులు దుర్వినియోగం చేశారని రాజేంద్ర ప్రసాద్ ఆరోపించారు. పంచాయతీలకు నిధులు ఇవ్వకుండా తమను ఇబ్బందులకు గురి చేశారని మండిపడ్డారు. సర్పంచ్‌లకు బిల్లులు చెల్లించకుండా వారిని వేధించారని ఆవేదన వ్యక్తం చేశారు. జగన్ హయాంలో తాము ఎన్నో ఉద్యమాలు చేసినట్లు ఆయన చెప్పుకొచ్చారు. తమ ఉద్యమాలు ఫలించి ఏపీలో ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని సంతోషం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం, పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి పవన్ కల్యాణ్ అధికారం చేపట్టాకే నిధులు విడుదల చేసి తమను ఆదుకున్నట్లు రాజేంద్ర ప్రసాద్ హర్షం వ్యక్తం చేశారు. జగన్ పాలనలో పంచాయతీలు సర్వనాశనం అయ్యాయని, గ్రామాలకు కేటాయించాల్సిన నిధులను సైతం వైసీపీ నాయకులు దోచుకున్నారని మండిపడ్డారు. నాడు తమ సమస్యలపై రాష్ట్ర వ్యాప్తంగా పలువురు నేతలు గళమెత్తారని, వారి పోరాట పటిమను గుర్తించిన చంద్రబాబు... కలిశెట్టి అప్పలనాయుడు, దుగ్గుపాటి ప్రసాద్, గొందు శంకర్‌లకు టిక్కెట్లు ఇచ్చి ప్రోత్సహించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్ నాయకులు, కార్యకర్తలు ఆంధ్రప్రదేశ్ సర్పంచుల సంఘం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



*విజయవాడ సెంట్రల్ 23వ డివిజన్ గవర్నర్‌పేటలో సీవీఆర్ బాలికల కళాశాల నందు ఇంటర్మీడియట్ విద్యార్థినులకు ప్రభుత్వం అందిస్తున్న లాంగ్ నోట్ బుక్స్, బ్యాగ్‌లతో పాటు స్వచ్ఛంద సేవ సంస్థ వారు అందిస్తున్న రెండు జతల కాలేజీ యూనిఫామ్స్‌ను నియోజకవర్గ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు అందజేశారు.*

# రెడ్ బుక్ చూసి భయపడుతున్న వైసీపీ నాయకులు



మంత్రి నారా లోకేశ్ రెడ్ బుక్‌ను ఓపెన్ చేయకూడదని వైసీపీ నేతలు కోరుకుంటున్నారని విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని అన్నారు. రెడ్ బుక్ అంటే చాలు... వైసీపీ నేతలకు భయం పట్టుకుందని విమర్శించారు. ఉనికి కోసమే ఢిల్లీలో జగన్ ధర్నా డ్రామాలు ఆడుతున్నారని మండిపడ్డారు. తమ ప్రభుత్వం వచ్చాక 36 రాజకీయ హత్యలు జరిగాయని జగన్ ఆరోపించారని... వివరాలు అడిగితే పారిపోయారని విమర్శించారు.

# బాలయ్య అభివృద్ధి పనులకు వైసీపీ ఎంపీటీసీలు ఫిదా

**టీడీపీలోకి చేరికలు.. ఆహ్వానించిన స్థానిక నాయకత్వం**



హిందూపురం (చైతన్యరథం): శ్రీసత్యసాయి జిల్లా చిలమత్తూరు మండలంలో రాజకీయాలు శరవేగంగా మారిపోతున్నాయి. 15 మంది వైసీపీ ఎంపీటీసీల్లో 10 మంది శనివారం తెలుగుదేశంపార్టీ తీర్థం పుచ్చుకున్నారు. హిందూపురం నియోజకవర్గం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులై వైసీపీని వీడి టీడీపీలో చేరామని వారు తెలిపారు. ఈ నేపథ్యంలో ముందస్తు చర్యలు కోసం పోలీసులు భారీగా వచ్చారు. ప్రస్తుతం ఉన్న వైసీపీ ఎంపీపీ పురుషోత్తంరెడ్డిని తప్పించి టీడీపీ ఎంపీపీని ఎన్నుకునేందుకు టీడీపీ అధిష్టానం సర్వం సిద్ధం చేసింది. నియోజకవర్గానికి ఎమ్మెల్యే బాలకృష్ణ వచ్చాక పార్టీ మారిన ఎంపీటీసీలతో కలిసి కొత్త ఎంపీపీని ఎన్నుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ నెలలో జరగాల్సిన చిలమత్తూరు మండల సర్వసభ్య సమావేశం రెండు సార్లు వాయిదా పడింది. తదుపరి సమావేశం 90 రోజులకు జరుగుతుందని ఎంపీడీవో రామకుమార్ తెలిపారు. భవిష్యత్తులో జరిగే మండల అభివృద్ధి కార్యక్రమాలు అన్నింటికీ మద్దతు ఇచ్చి సజావుగా పాలన సాగేందుకు కృషి చేస్తామన్నట్లు ఎంపీడీవో వెల్లడించారు.

# శ్వేతపత్రంలో 'శ్వేత' ఎవరనే రకాలు వైసీపీ నేతలు

*ఎద్దేవా చేసిన టీడీపీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు*



రాజమహేంద్రవరం (చైతన్యరథం) : జగన్‌కి చిన్న మెదడు పోయిందని రాజమండ్రి అర్బన్ ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు దుయ్యబట్టారు. అసెంబ్లీకి రాకుండా ఢిల్లీలో చిత్ర విచిత్ర విన్యాసాలు చేశారని మండిపడ్డారు. వైసీపీ హయాంలో క్రైం క్యాపిటల్, గంజాయి క్యాపిటల్‌గా మారిన రాష్ట్రాన్ని తిరిగి నిలబెట్టేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. వైసీపీ బిస్కెట్లకు ఆశపడి మాజీ ఇంటెలిజెన్స్ చీఫ్ పీఎస్‌ఆర్ ఆంజనేయులు తనను పార్టీ మారమని ఎంతో ఒత్తిడి చేశారని గుర్తు చేసుకున్నారు. జగన్ ఇకనైనా అసెంబ్లీకి రావాలని కోరారు. అసెంబ్లీకి జగన్ వస్తేనే బాగుంటుందని అన్నారు. అసెంబ్లీకి రావాలి జగన్- కావాలి జగన్ అన్నదే తమ నినాదంగా పేర్కొన్నారు. కేసులు ఎంతమంది మీద ఉన్నాయి అని నిన్న సీఎం అడిగితే నిలబడిన ఎమ్మెల్యేల కళ్లన్నీ జగన్ అసెంబ్లీ రాక కోసం వేచి చూస్తున్నారని ఆదిరెడ్డి వాసు తెలిపారు. వైసీపీ నేతలకు కనీసం శ్వేత పత్రం అంటే ఏంటో తెలుసో లేదో అని ఎద్దేవా చేశారు. శ్వేతపత్రంలో శ్వేత ఎవరనే రకాలు వైసీపీ నాయకులు అంటూ ఆదిరెడ్డి వాసు ఎద్దేవా చేశారు.

# ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేయాలి

- త్వరలోనే ఇదే అంశంపై ముఖ్యమంత్రిని, వ్యవసాయశాఖ మంత్రిని కలుస్తాం
- పండ్ల తోటల పెంపకం పరిమితిని 5 ఎకరాల నుంచి 10 ఎకరాలకు పెంచాలి
- ప్రభుత్వాన్ని కోరిన రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత



**రాప్తాడు (చైతన్యరథం):** ప్రస్తుతం వ్యవసాయం చేయాలంటే.. పెట్టుబడులు పెరిగి భారంగా మారిందని.. ఇలాంటి పరిస్థితుల్లో ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేయడమే సరైన పరిష్కారమని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అభిప్రాయ పడ్డారు. ఇదే అంశాన్ని గతంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చాలా సార్లు చెప్పారని గుర్తు చేశారు. అనంతపురంలోని తన క్యాంపు కార్యాలయంలో పలువురు రైతులు పరిటాల సునీతను కలిసి నేటి వ్యవసాయ పరిస్థితుల గురించి చర్చించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ... రైతులు పెట్టుబడులు తగ్గిస్తేనే వ్యవసాయం మనుగడ సాధ్యమవుతుందన్నారు. అనంతపురం లాంటి కరువు జిల్లాలో రైతులను ఆదుకునేందుకు ఉపాధి హామీ పథకంలో భాగంగా పండ్ల తోటల పెంపకాన్ని చేపడుతున్నారన్నారు. ప్రస్తుతం ఐదు ఎకరాలలోపు ఉన్న రైతులకు మాత్రమే ఈ పథకాన్ని వర్తింపజేస్తున్నారు. అయితే అనంతపురం జిల్లాలో ఎక్కువమంది 5నుంచి 10 ఎకరాల వరకు భూములు ఉన్న రైతులే ఉన్నారు. దీన్ని దృష్టిలో పెట్టుకుని పండ్ల తోటల పెంపకం పథకాన్ని 10 ఎకరాల లోపు రైతులకు కూడా వర్తింపజేయాలి. పరిమితిని పది ఎకరాలకు పెంచితే ప్రయోజనకరంగా ఉంటుందన్నారు. ఉమ్మడి జిల్లాలో అత్యంత తక్కువ వర్షపాతం ఉన్నందున రైతుల్ని ఉద్యాన పంటల వైపు నడిపించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ జిల్లాలో సంప్రదాయ పంటలు సాగు చేస్తున్న రైతులు నష్టాలు మూట కట్టుకుంటున్నారని అన్నారు. పండ్లతోటల సాగు ఎక్కువ పెట్టుబడితో కూడుకున్నది కాబట్టి రైతులను ఆదుకోవాల్సిన బాధ్యత మన ప్రభుత్వంపై ఉందన్నారు. పరిమితిని పది ఎకరాలకు పెంచడం ద్వారా లక్షలాది మంది రైతులకు ఉపయోగపరంగా ఉంటుందన్నారు. పది ఎకరాల వరకు అర్హతను పెంచి 5 ఎకరాల్లో పండ్ల మొక్కలు పెంపకానికి అవకాశం కల్పిస్తే రైతులకు మేలు జరుగుతుందని తెలిపారు. ఇదే అంశాన్ని త్వరలోనే ముఖ్యమంత్రి, వ్యవసాయశాఖ మంత్రిని కలిసి వివరిస్తామని సునీత అన్నారు.

# తాగునీటి సమస్య లేకుండా చేయడమే నా ప్రథమ లక్ష్యం

- పేట ప్రజలకు అందుబాటులోకి మినరల్ వాటర్
- టీడీపీ ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు వెల్లడి



**చిలకలూరిపేట (చైతన్యరథం):** పట్టణ వాసులకు తాగునీటి సమస్య లేకుండా చేయడమే నా ప్రథమ లక్ష్యమని, మినరల్ వాటర్‌ను అతి తక్కువ ధరకు త్వరలో పేట ప్రజలకు అందుబాటులోకి తేనున్నామని టీడీపీ ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు వ్యాఖ్యానించారు. గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా 2.3 నెలలుగా పట్టణ వాసులకు ఏర్పడిన తాగు నీటి సమస్యకు చరమగీతం పాడనున్నానని పుల్లారావు తెలియజేసారు. శనివారం ఉదయం11 గంటల నుండి సుమారు రెండు గంటలు పాత మంచి నీటి చెరువు వద్ద మోటార్ల ద్వారా నీటిని నింపుతున్న పనులను ప్రత్తిపాటి పుల్లారావు పర్యవేక్షించారు. అనంతరం కొత్త మంచి నీటి చెరువును నింపుతున్న పనులను పర్యవేక్షించారు. ఈ సంధర్భంగా అయన మట్లాడుతూ... పేట తాగు నీటి సమస్యను ఇరిగేషన్ మంత్రి నిమ్మల రామానాయుడు దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందని తెలిపారు. 5 టిఎంసిల నీరు పట్టణ వాసుల తాగునీటి అవసరాలకు సరిపోవని, మరో 3 టిఎంసిల నీరు అదనంగా కావాలని అడిగి, వారిని ఒప్పించడం జరిగిందని ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. గత బుధవారం నుండి మొదలైన నీటి విడుదల వచ్చే నెల 6వ తేది వరకు ఉంటుందని తెలియజేసారు. ఇక నుండి పట్టణంలోని మెరక ప్రాంతాలలో కూడా నీటి సమస్య లేకుండా నీటి పరిమాణాన్ని పెంచి సరఫరా చేయాలని అధికారులను ఆదేశించారు. అంతేకాకుండా ఎన్టీఆర్ సుజల ద్వారా 2/- రూపాయలకే మినరల్ వాటర్‌ను ఆగష్టు 15వ తేదీ నుంచి 25 అవుట్ లెట్ ద్వారా ప్రజలకు అందించే ఏర్పాట్లు జరుగుతున్నాయని తెలియజేసారు. కిన్లే నీటితో సమానంగా నాణ్యత కలిగిన మినరల్ వాటర్ ను కేవలం 2 రూపాయలకే ప్రజలకు అందించి తద్వారా ప్రజారోగ్యాన్ని మెరుగుపరిచే కార్యక్రమము చేపట్టనున్నట్లు వారు ఈ సంధర్భంగా తెలియజేసారు. టిడ్కో నివాస గృహాలు విషయంలో కూడా ప్రత్యేక పర్యవేక్షణ తీసుకుంటున్నామని, అందులో భాగంగానే పట్టణ సీఐని పల్లె నిద్ర చేయమని ఆదేశించామని తెలిపారు. త్వరలో నేను కూడా స్వయంగా టిడ్కో గృహాల వద్ద పల్లె నిద్ర కార్యక్రమము చేస్తానని తెలియజేసారు. టిడ్కో గృహాల వద్ద ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలు జరిగినా ఇక ఉపేక్షించమని, అటువంటి చర్యలకు పాల్పడే వారిపై ఉక్కు పాదం మోపుతానని తెలిపారు. నాడు జిల్లాలో ఎవరికీ సాధ్యం కాని విధంగా ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఈ 52 ఎకరాల సముదాయంలో కట్టిన 4500 ఇళ్లను అర్హులకే అందించి, ఒక ప్రశాంతమైన వాతావరణంలో ప్రజలు ఇక్కడ నివాసం ఉండేలా చర్యలు తీసుకోనున్నట్లు పుల్లారావు తెలిపారు.

# దర్శిలో వైసీపీకి షాక్

- పార్టీని వీడిన వైసీపీ సర్పంచులు, ఎంపీటీసి, కార్యకర్తలు
- గొట్టిపాటి లక్ష్మి సమక్షంలో టీడీపీలోకి చేరిక
- ఎన్డీయే కూటమి పాలనలోనే అభివృద్ధి సాధ్యం



**దర్శి (చైతన్యరథం):** ప్రకాశం జిల్లాలో ఇప్పటి వరకూ వైసీపీకి కంచుకోటగా ఉన్న దర్శి నియోజకవర్గంలో అనూహ్య రాజకీయ మార్పులు చోటుచేసుకున్నాయి. ఆ నియోజకవర్గం సర్పంచులు, ఎంపీటీసి, కార్యకర్తలు ఆ పార్టీని వీడటంతో వైసీపీ కోటకు బీటలు వారాయి. దర్శి నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ గొట్టిపాటి లక్ష్మి ఎన్డీయే కూటమి ఎమ్మెల్యే అభ్యర్థిగా రావడంతో అక్కడ ఒక్కసారిగా అనూహ్య మార్పులు చోటుచేసుకున్నాయి. గొట్టిపాటి లక్ష్మి నాయకత్వ తీరును మెచ్చుకుని ఇతర పార్టీల నాయకత్వ శ్రేణులు ఆమెతో కలిసి అడుగేయడానికి సిద్ధపడుతున్నారు. నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయాలనే ఆమె సంకల్ప కృషికి తాముసైతం భాగస్వాములం అవుతామని ముందుకొస్తున్నారు. అందులో భాగంగా శనివారం ముండ్లమూరు మండలానికి చెందిన పలువురు సర్పంచ్‌లు, ఎంపీటీసి, కార్యకర్తలు వైసీపీని వీడి లక్ష్మీ సమక్షంలో టీడీపీలో చేరారు. ఈ సందర్భంగా గొట్టిపాటి లక్ష్మి మాట్లాడుతూ... గత వైసీపీ పాలనలో గ్రామ, మండల ప్రజాప్రతి నిధులు ప్రజల మద్దతుతో గెలిచినప్పటికీ కేవలం ఉత్సవ విగ్రహాల్లానే మిగిలిపోయారని చెప్పారు. అప్పటి ప్రభుత్వం అభివృద్ధి పట్ల పూర్తి నిర్లక్ష్యంతో స్థానిక సంస్థల నిధులను దారిమళ్ళించిందన్నారు. దీంతో ప్రజాప్రతినిధులుగా గెలిచినా తమ హయాంలో అభివృద్ధి చేయలేకపోయామనే బాధ ప్రతీ సర్పంచి, ఎంపిటీసి, జెడ్పీటీసీలకూ ఉందని గుర్తు చేశారు. కనీసం గ్రామంలో సర్పంచి ఉంటారనే అవగాహన కూడా లేనివిధంగా గత పాలకులు పంచాయతీ రాజ్ వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేశారన్నారు. ప్రజలకు, ప్రజాప్రతినిధులకు మధ్య సంబంధాలను తెగిపోయిన విధంగా అప్పటి ప్రభుత్వ అరాచక పాలనను ఎవరూ జీర్ణించుకోలేరన్నారు. కాబట్టే, ఈరోజు నియోజక వర్గ వ్యాప్తంగా వైసీపీకి చెందిన ప్రజాప్రతినిధులు టీడీపీలో చేరేందుకు ఆసక్తి చూపుతున్నారని గొట్టిపాటి లక్ష్మి అన్నారు. సుదీర్ఘ రాజకీయ అనుభవశాలి నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా, సమర్థవంతమైన దమ్మున్న నేత డిప్యూటీ సీఎంగా కొణిదెల పవన్ కళ్యాణ్ సారథ్యంలో సర్పంచులు, ఎంపీటీసి, జెడ్పీటీసీ లకు సరైన గౌరవం దక్కుతోందన్నారు. గ్రామాల లో రోడ్లు, మంచినీటితో పాటు ఇతర సదుపాయాల కల్పన... వివిధ ప్రభుత్వ పథకాలన్నీ స్థానిక ప్రజాప్రతినిధుల చేతుల మీదుగానే జరిపించేది ఎన్డీయే ప్రభుత్వం అన్నారు.

**ఢిల్లీ వెళ్ళి ధర్నా చేయడం సిగ్గుచేటు**

గ్రామస్థాయి నుంచి మండలం, జిల్లా స్థాయి నాయకుల వరకు ఎమ్మెల్యేలు, ఎంపీలు రాష్ట్ర అభివృద్ధిపై చర్చించేందుకు మమేకం కావడం ఇప్పుడే చూస్తున్నామని గొట్టిపాటి లక్ష్మి అన్నారు. గత ప్రభుత్వ ఐదేళ్ళ హయాంలో ఇలాంటి స్నేహపూర్వక సంస్కృతిని చూడలేదన్నారు. మట్టి, ఇసుక, మైనింగ్ మాఫియాలను నడిపించి ఆనాటి పాలకులు ఇష్టారీతిగా వ్యవహరించి ప్రశ్నించిన వారిపై దాడులు, అక్రమ కేసులకు దిగారన్నారు. సొంత సామాజికవర్గానికి చెందిన బంధువులనే నియోజకవర్గాలకు ఇంచార్జులుగా పెట్టి స్థానిక నేతల్ని బొమ్మలుగా చేసి హత్యారాజకీయాలు చేశారన్నారు. అప్పట్లో వైసీపీ పెద్దల బ్యాచ్ చేసిన అకృత్యాలకు పక్క రాష్ట్రాల్లో తలెత్తుకుని తిరగలేని పరిస్థితి ని అందరం చూశామని ఆమె గుర్తు చేశారు. రాష్ట్రానికి రావాల్సిన బ్రాండ్ ఇమేజ్ మీద దెబ్బకొట్టి.. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నెలైనా తిరగకుండానే రాష్ట్ర పతి పాలన కోరుతూ జగన్ మోహన్ రెడ్డి గారు ఢిల్లీ వెళ్ళి ధర్నా చేయడం అత్యంత సిగ్గుచేటు అని గొట్టిపాటి లక్ష్మి చెప్పారు. కనీస ప్రతిపక్ష హోదా కోల్పోయి కూడా ఇంకా నీచరాజకీయాలు మాను కోనటువంటి వైసీపీని ఛీకొడుతున్న క్రమంలో ఆ పార్టీ కేడర్ మొత్తం ఖాళీ చేస్తున్నారు. ఇంకా ఆ పార్టీలో ఉన్నవారు కూడా ఆలోచించి మెరుగైన పాలన అందించే ఎన్డీఏ కూటమి ప్రభుత్వానికి మద్దతుగా నిలవడం మంచిదని గొట్టిపాటి లక్ష్మి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దర్శి నియోజకవర్గ మండల టీడీపీ మండల అధ్యక్షులు, వివిధ హోదాల్లో ఉన్న టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, అనుబంధ సంఘాలు, మహిళలు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# మిస్సైల్ మ్యాన్ జీవితం యువతకు ఆదర్శం

**- అబ్దుల్ కలాం చిత్రపటానికి నివాళులర్పించిన టీడీపీ నేత పాతర్ల రమేష్**



**మంగళగిరి (చైతన్యరథం) :** మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాంను ఆదర్శంగా తీసుకొని యువత ముందుకు సాగాలని తెలుగుదేశంపార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్ పిలుపునిచ్చారు. మంగళగిరి తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయంలో కలాం వర్ధంతి సందర్భంగా అబ్దుల్ కలాం చిత్రపటానికి పాతర్లతో పాటు పలువురు నాయకులు నివాళు లర్పించారు. ఈ సందర్భంగా పాతర్ల రమేష్ మాట్లాడుతూ... శాస్త్రవేత్తగా, ప్రజా రాష్ట్రపతిగా, విద్యార్థులకు మార్గనిర్దేశకునిగా, రచయితగా అసమాన ప్రతిభా పాటవాలు చూపిన మహోన్నత వ్యక్తి డాక్టర్ అవుల్ ఫకీర్ జైనలుబ్దీన్ అబ్దుల్ కలాం అని కొనియాడారు. మనందరికీ ఏపీజే అబ్దుల్ కలాంగా సుపరిచితులైన ఆయన... మిస్సైల్ మ్యాన్‌గా భారత సాంకేతిక సామర్థ్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన అసామాన్య ప్రజ్ఞాశాలి అని కీర్తించారు. రామేశ్వరం నుంచి రాష్ట్రపతి భవన్ వరకు.. పేపర్ బాయ్ నుంచి ప్రెసిడెంట్ వరకు సాగిన ఆయన జీవన ప్రస్థానం యువతరానికి స్ఫూర్తిదాయకమని రమేష్ పేర్కొన్నారు. ఎంత ఎదిగినా ఒదిగి ఉండాలనే ఆయన స్వభావం ఎందరికో మార్గనిర్దేశం. 'కలలు కనండి.. వాటిని సాకారం చేసుకోండి' అని కలాం చెప్పిన మంచి మాట యువతలో ఆత్మవిశ్వాసం నింపుతుందన్నారు. కలాం అడుగు జాడాల్లో నడవడమే ఆయనకు మనం ఇచ్చే గొప్ప నివాళి అని పాతర్ల వ్యాఖ్యానించారు.

చైతన్యరథం

# భారతదేశ రక్షణ రంగాన్ని అగ్రపథంలో నిలిపిన మహోన్నత వ్యక్తి కలాం

❑ శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య



జగ్గయ్యపేట (చైతన్యరథం): శాస్త్రవేత్తగా, ప్రజా రాష్ట్రపతిగా, విద్యార్థులకు మార్గనిర్దేశకునిగా, రచయితగా అసమాన ప్రతిభా పాటవాలు చూపిన మహోన్నత వ్యక్తి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం అని టీడీపీ జాతీయ కోశాధికారి, శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య అన్నారు. కలాం గారి వర్థంతిని పురస్కరించుకొని జగ్గయ్యపేట పట్టణంలో ఎన్టీఆర్ సర్కిల్ వద్ద గల డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం విగ్రహానికి స్థానిక నేతలతో కలసి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఈ సందర్భంగా శాసనసభ్యులు శ్రీరాం తాతయ్య మాట్లాడుతూ.. భారతదేశ రక్షణ రంగాన్ని అగ్రపథంలో నిలిపిన మహోన్నత వ్యక్తి, రాష్ట్రపతి పదవికే వన్నె తెచ్చిన మహనీయుడు, భారతరత్న డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం. మిస్సైల్ మ్యాన్'గా భారత సాంకేతిక సామర్థ్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన అసామాన్య ప్రజ్ఞాశాలి అన్నారు. రామేశ్వరం నుంచి రాష్ట్రపతి భవన్ వరకు.. పేపర్ బాయ్ నుంచి ప్రెసిడెంట్ వరకు సాగిన ఆయన జీవన ప్రస్థానం యువతరానికి స్ఫూర్తిదాయకమన్నారు. ఎంత ఎదిగినా ఒదిగి ఉండాలనే ఆయన స్వభావం ఎందరికో మార్గనిర్దేశం. 'కలలు కనండి.. వాటిని సాకారం చేసుకోండి' అని కలాం చెప్పిన మంచి మాట యువతలో ఆత్మవిశ్వాసం నింపుతుందన్నారు. ఒక శాస్త్రవేత్తగా జీవితాన్ని ప్రారంభించిన కలాం.. తర్వాత అంతరిక్ష పరిశోధనల్లో భారత్‌కు ఎన్నో విజయాలు అందించారన్నారు. అలాంటి మహోన్నత వ్యక్తి సేవల్ని భారత జాతి ఎన్నటికీ మరిచిపోలేదన్నారు. నేడు అబ్దుల్ కలాం వర్థంతి సందర్భంగా ఆయన చెప్పిన మంచి మాటలను స్మరించుకుందామన్నారు.

## మిస్సైల్ మ్యాన్ ఆఫ్ ఇండియాకు ఘన నివాళి : ఎమ్మెల్యే సౌమ్య



నందిగామ(చైతన్యరథం) : నందిగామ పట్టణం కాకాని నగర్ కార్యాలయంలో భారత మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం వర్థంతి సందర్భంగా స్థానిక ఎన్డీఏ నేతలతో కలిసి ఆయన చిత్రపటానికి శాసనసభ్యులు తంగిరాల సౌమ్య పూలమాలవేసి నివాళులర్పించారు. ఆమె మాట్లాడుతూ.. భారత మాజీ రాష్ట్రపతి, శాస్త్ర సాంకేతిక రంగాల్లో మన దేశాన్ని ఎంతో ముందుకు నడిపించారని ఆమె కొనియాడారు. ప్రపంచ ప్రఖ్యాత శాస్త్రవేత్త, మిస్సైల్ మ్యాన్ ఆఫ్ ఇండియాగా గుర్తింపు పొందారని, సంకల్పం ఉంటే ఎంతటి ఉన్నత శిఖరాలనైనా చేరగలమన్న సందేశాన్ని యువతరానికి అందించారు మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం.

దేశ అణు, శాస్త్రీయ రంగాలకు సరికొత్త మార్గనిర్దేశనం చేసిన దార్శనికులు కలాం వర్ధంతి సందర్భంగా ఆ మహనీయుని స్మృతికి ఇదే మా ఘన నివాళులు అని ఆమె అన్నారు.

## భారత జాతి గర్వించదగ్గ వ్యక్తి అబ్దుల్ కలాం

- టీడీపీ నేత, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు



విజయవాడ (చైతన్యరథం): శాస్త్రవేత్తగా, ప్రజారాష్ట్రపతిగా, విద్యార్థులకు మార్గనిర్దేశకునిగా, రచయితగా అసమాన ప్రతిభా పాటవాలు చూపిన మహోన్నత వ్యక్తి డాక్టర్ అవుల్ ఫకీర్ జైనలుబ్దీన్ అబ్దుల్ కలాం అని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు అన్నారు. కలాం వర్ధంతిని పురస్కరించుకొని విజయవాడ రూరల్ మండలం గొల్లపూడి కార్యాలయంలో స్థానిక నేతలతో కలసి అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా దేవినేని ఉమా మాట్లాడుతూ, 'మిస్సైల్ మ్యాన్'గా భారత సాంకేతిక సామర్థ్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన అసామాన్య ప్రజ్ఞాశాలి అన్నారు. రామేశ్వరం నుంచి రాష్ట్రపతి భవన్ వరకు.. పేపర్ బాయ్ నుంచి ప్రెసిడెంట్ వరకు సాగిన ఆయన జీవన ప్రస్థానం యువతరానికి స్ఫూర్తిదాయకమన్నారు. ఎంత ఎదిగినా ఒదిగి ఉండాలనే ఆయన స్వభావం ఎందరికో మార్గనిర్దేశం. 'కలలు కనండి.. వాటిని సాకారం చేసుకోండి' అని కలాం చెప్పిన మంచి మాట యువతలో ఆత్మవిశ్వాసం నింపుతుందన్నారు. ఒక శాస్త్రవేత్తగా జీవితాన్ని ప్రారంభించిన కలాం.. తర్వాత అంతరిక్ష పరిశోధనల్లో భారత్‌కు ఎన్నో విజయాలు అందించారన్నారు. అలాంటి మహోన్నత వ్యక్తి సేవల్ని భారత జాతి ఎన్నటికీ మరిచిపోలేదన్నారు. నేడు అబ్దుల్ కలాం వర్ధంతి సందర్భంగా ఆయన చెప్పిన మంచి మాటలను స్మరించుకుందామన్నారు.

## వైకాపా ఇసుక అక్రమ రవాణాపై ధ్వజం!

❑ తేదేపా పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు

❑ అధికారుల తీరు మార్చుకోకపోతే చర్యలు తప్పవని హెచ్చరిక

❑ త్వరలోనే ఇసుక క్వారీ కలెక్టర్‌కి ప్రతిపాదనలు - చమర్తి



రాజంపేట (చైతన్యరథం): నిర్మాణ రంగానికి బాసటనిస్తూ వేగంగా ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చెందాలనేటువంటి కీలకమైన నిర్ణయాలలో భాగంగా ఇసుకను ఉచితంగా ఇస్తే అటు భవన నిర్మాణ కార్మికులు,ఇటు నిర్మాణరంగం ఊపందుకుంటుందని ఎన్డీఏ ప్రభుత్వం ఉచిత ఇసుక తీసుకొచ్చిందని తన క్యాంపు కార్యాలయం నందు ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు తెలియజేసారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉచిత ఇసుక విధానం అమలవు తున్నప్పటికీ, ఇసుక అక్రమ రవాణా జరుగుతుందని,అక్రమ రవాణా పై ఎక్సైజ్, పోలీస్ అధికారులు నిర్లక్ష్యం తగదని ఆయన హెచ్చరించారు. త్వరలోనే రాజంపేటకు ఇసుక రీచ్ ఏర్పాటుకు జిల్లా కలెక్టర్‌కి ప్రతిపాదనలు పంపామని, తొందరలోనే అందుబాటులోకి తీసుకువస్తామని ఈ సందర్భంగా ఆయన ప్రజలకు తెలియజేశారు. తక్షణమే ఇసుక అక్రమ రవాణాపై అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని,లేనిపక్షంలో తీవ్రమైన పరిణామాలు అధికారులు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రోడ్డు రవాణా మాజీ డైరెక్టర్ గుల్జార్ భాష, పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి కోవూరు సుబ్రహ్మణ్యం నాయుడు,పట్టణ అధ్యక్షులు దగ్గుబాటి సుబ్రహ్మణ్యం నాయుడు, రాజంపేట మండల పార్టీ ఉపాధ్యక్షులు సతీష్ రాజు, పట్టణ మైనారిటీ అధ్యక్షులు ఎస్కే కరీమ్, మాజీ కౌన్సిలర్ జీలాని భాష, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సేవ, సహాయం చేయడంలో టీడీపీ ముందంజ

- ఆర్థిక సహాయం చేసిన ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్



విజయవాడ తూర్పు (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ అంటే కేవలం రాజకీయాలు చేయడమే కాదని, సహాయం అవసరమైన వారికి అందించడంలో కూడా ముందుంటుందని తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ అన్నారు. తూర్పు నియోజకవర్గ 4వ డివిజన్కు చెందిన తుళ్లూరి నాగరాజు ఇటీవల చనిపోగా అతని పిల్లలు సన్విత, పరమేశ్వరిల స్కూలు ఫీజు నిమిత్తం రూ.10 వేలు, అలాగే ఇటీవల మరణించిన ఐట్టు రమణ కుటుంబానికి రూ.5 వేలు ఆర్థిక సహాయాన్ని గద్దె రామ్మోహన్ సొంత నిధులతో వారికి అందజేశారు. ఈ ఆర్థిక సహాయాన్ని కార్పొరేటర్ జాస్తి సాంబశివరావు కార్యాలయం వద్ద శనివారం ఉదయం అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అంటేనే సేవ, సహాయానికి మారుపేరు అని అన్నారు. ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా ఎంతో మంది పేదలకు సహాయం చేయడంతో పాటుగా బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రి ద్వారా వేల సంఖ్యలో క్యాన్సర్ రోగులకు వైద్య సేవలు అందించామన్నారు. తెలుగుదేశం పార్టీ తరుపున ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించామని చెప్పారు. తమ పార్టీకి అధికారం ఉన్నా లేకపోయినా టీడీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు సేవా కార్యక్రమాలు నిర్వహించడంలో ముందంజలో ఉంటారని చెప్పారు. విపత్కర పరిస్థితులు వచ్చినప్పుడు, వరదలు వచ్చినప్పుడు ఎన్టీఆర్ ట్రస్టు ద్వారా నారా భువనేశ్వరి నేతృత్వంలో బాధితులను ఆదుకోవడం జరుగుతుందన్నారు.

## నెల్లూరును నగరాన్ని నెంబర్ వన్ స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దుదాం

❑ ప్రజలకు పిలుపునిచ్చిన టీడీపీ బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధర్మవరం సుబ్బారావు




నెల్లూరు (చైతన్యరథం) : ప్రపంచలోనే నెల్లూరు నగరాన్ని నెంబర్‌వన్ స్మార్ట్‌సిటీగా అభివృద్ధి చేయాలన్న రాష్ట్ర మున్సిపల్‌శాఖ మంత్రి నారాయణ ఆశయాలకు అనుగుణంగా ప్రతిఒక్కరూ పనిచేయాలని టీడీపీ బీసీసెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధర్మవరం సుబ్బారావు వ్యాఖ్యానించారు. పార్టీ నాయకులు ప్రజలకు అనునిత్యం అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ నగరాన్ని నెంబవర్ స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దుదామని పిలుపునిచ్చారు. ఈ మేరకు శనివారం నెల్లూరు సిటీ 47వ డివిజన్‌లో మెరుగైన పారిశుద్ధ్యం కోసం స్థానిక ప్రజాపతినిధులతో కలిసి ధర్మవరం సుబ్బారావు చర్యలు ప్రారంభించారు. అందులో భాగంగా పారిశుద్ధ్య కార్మికులకు చెత్త సేకరించేందు వీలుగా రెండు ట్రాలీలను 47వ డివిజన్ కమిటీ సభ్యులు అబ్దుల్ రెహమాన్ సహకారంతో అందజేశారు. అనంతరం సుబ్బారావు మాట్లాడుతూ... నగరంలో పరిశుభ్రతకు ప్రజలు ప్రాధాన్యతను ఇవ్వాలని, ప్రస్తుతం వర్షాకాలం కావడంతో సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఎక్కువగా ఉందని ప్రతిఒక్కరూ అప్రమత్తంగా ఉండటంతో పాటు వారి పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ప్రాణాంతక వ్యాధుల నుంచి మనకు మనం రక్షించుకోవాలన్నారు. ఇంటి పరిసరాల్లో నిరుపయోగంగా ఉన్న చెత్తను సేకరించి ఎప్పటికప్పుడు కార్పొరేషన్ అధికారులకు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ టీడీపీ ఇన్‌ఛార్జ్ డాక్టర్ గణేష్ కుమార్, అబ్దుల్ రెహమాన్, కోటపాటి రాజా, సిద్ధ కళాచారి, అడ్వకేట్ హఫీస్, షేక్ ఇస్మాయిల్, ముని శేఖర్, ఆర్కాట్ కృష్ణ, చంద్రశేఖర్ అర్థంకి, కంచి కృష్ణ, వీరమల్ల చంద్ర, షేక్ ఏజాజ్, మధు చిలకపాటి, పిల్లా ప్రసాద్, రాధాకృష్ణ, జస్వంత్, మేఘన, త్రివేణి, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.